వాల్మీకికి వ్యాసులవారి జబాబు

శ్రీ వేలూరి శివరామశాస్త్రి

౧

వాలి రాములవారి దెబ్బ తిని కింద పడ్డాడు! తలకిమ్ము తగ్గి కళ్లు తెరికికి వచ్చేసరికి ఎదట రామలక్ష్మణులు నిల్చొని ఉన్నారు! వాలి అప్పుడిల్లా అన్నాడు:

నేను సుగ్రీవునితో యుద్ధం చేస్తూఉండంగా నీవు నన్ను చంపావు. నన్ను చంపి నీవేమి మూటగట్టుకొన్నావు! 'సుగ్రీవునితో తలపడవద్దని తార చెప్పింది. ఐనా నిన్ను నమ్మి తలపడ్డాను. రాముడంటే ఎంతో పేరుంది. నే నింకొక్కళ్లతో యుద్ధంచేస్తూఉండగా నీవు నన్ను కొట్టవని నిన్ను చూడకముందనుకున్నాను. నీవు సాధుత్వం వేసికొన్న కొంగవని ఇప్పుడు తెలిసికొన్నాను. నేను నీదేశంలోగాని నీపట్నంలోగాని ఏ పాపమూ చేయలేదు. నీకు నే నేమీ అవమానం చేయలేదు. దోషమేమీ లేని నన్నెందుకు చంపావయ్యా? నేను కాయగసుళ్లూ వేళ్లు వెల్లంకులూ తినేవాణ్ణి. వనచరుణ్ణి. నీమీద కత్తికట్టలేదు. నీవు నేయీ అన్నమూ తినేవాడవు, రాచబిడ్డవు, పేరు ప్రతిష్ఠలు కలవాడవు. నీవు అహింసా సూచకంగా జడలు పెంచుకున్నావు. వల్కలాలు కట్టుకున్నావు. క్షత్రియునకు పుట్టినవా డెవడయినా ఇటువంటిపాడుపని చేస్తాడా? నీవు రఘుకులంలో పుట్టినవాడ వనిన్నీ ధార్మికుడవనిన్నీ వింటాం. నీ పిల్లా చెడిపోయి మునివేషం వేసికొని ఎందుకు తిరుగుతావోకదా!...భూమికోగాని వెండిబంగారాలకుగాని రాజు లింకోళ్లను చంపుతారు. మాకున్నవి అడవులూ పర్వతాలూ. వీటికి నీకేటిలోభం? ... రాజు తన యిష్టం వచ్చినట్లు నడవరాదు. కాని నీదారి వేరు. నీవు స్వేచ్ఛాచారివి. కోపివి. అస్థిరచిత్తుడవు. నీవ్యవహారంలో ఔదార్యంలేదు. నీవు యుక్తాయుక్తాలు లేకుండా బాణం ప్రయోగించడంలో దిట్టవు. నీవు కామవశుడవై ఇంద్రియాలెటు లాగితే అటు పోతున్నావు. నేను నిరపరాధిని. నీవు నన్ను అన్యాయంగా చంపి నలుగురు పెద్దలలోనూ ఏమిసంజాయిషీ చెప్పుకుంటావ్? నాతో లెవరూ కట్టుకోరు. నాయెరుక ఇవరూ పట్టుకోరు. నామాంస మెవరూ ముట్టుకోరు. ఐదుగోళ్లుగల జంతువులలో ఏదుబందినీ, అడవిపందినీ, ఉడుమునూ, కుందేలునూ, తాబేలునూ మాత్రమే బ్రాహ్మణక్షత్రియులు తింటారు. నన్నుమాత్రం తినరు. అయినా నన్ను చంపావు. నీకూ నాకూ ఏమి లావాదేవీ ఉన్నదని ఇప్పుడు నీ పిల్లా నామీద విక్రమాడంబరం చూపించావయ్యా? నీవు నీభార్య నెత్తుకొనిపోయినవాళ్లమీద పరాక్రమించడం మేము వినలేదు. రామా! నీవు నా బారినిబడి యుద్ధమే చేస్తే ఈపాటికి యముడిమొహం చూచి ఉండేవాడివి*** నీవు సుగ్రీవుడికోసం నన్ను చంపావు. 'సీతను తీసుకోరావాలి' అని ముందు నాతో నే చెప్తే వెంటనే ఆమెను తీసుకోరావడమే కాకుండా రావణాసురిడి చేతులూ కాళ్లూ అంటగట్టి నీముందు పెట్టేవాణ్ణి. నాచావుతో సుగ్రీవుడికి రాజ్యంరావడం న్యాయమే కాని నీవు నన్ను అధర్మంగా చంపడమ్మటుకు అన్యాయ్యం. చా వెవరికీ తప్పదు. అందుకు నాకు చింతలేదు. కాని నన్ను చంపి నీ వేమి బాముకున్నావో కొంచెం ఆలోచించు.

(కిష్కింధ-౧౭)

రాముని ప్రత్యుత్తరం

నీవు కోతివి. నీకు బుద్ధిలేదు. నీవు పెద్దల దగ్గఱ చదువుకోలేదు. ఊరికేకేల్తావు *** నీవు సనాతనధర్మం విడిచి తమ్ముని పెండ్లాము తనలోళ్లకోయి ఇంట్లో పెట్టుకున్నావ్. నీవు పాపివి. ఓరికోతీ నీవు ధర్మభ్రష్టుడవు. కామపరవశుడవు. పైపాతకానికి ప్రాణదండమే దండం. కాబట్టి నిన్ను చంపాను.

ఇప్పుడు భరతుడు రాజు. మేము ఆయన ఆజ్ఞను నిర్వహిస్తున్నాం. కిష్కింధ రఘువుల ఏలుబడిలోది. కాబట్టి నేను నీకు తగిన శాస్తినే చేశాను.

నాకు లక్ష్మణు డెట్టివాడో సుగ్రీవుడూ అట్టివాడే. సుగ్రీవుడికి రాజ్యం లేదు. భార్య లేదు. ఈరెండూ సంపాదించి పెటతా నని మాట యిచ్చాను. ఆమాట చెల్లించకతప్పదు. నిన్ను నిగ్రహించవలెనో వలదో ధర్మదృష్టితో చూచుకో!

'పాపి రాజుచేతుల్లో తీర్పు పొందితే నిప్పాపు డౌతాడు; స్వర్గం పోతాడు. శత్రువు అనుభవించిగాని ముక్తిపొందిగాని పాపి పాపం పోగొట్టుకుంటాడు. కాని ఆపాపిని గనుక రాజు శిక్షించకపోతే పదరుపాపం ఆరాజునే పట్టుకుంటుంది? అని మనువన్నాడు.

నిన్ను చంపడానికి మరొకారణం వుంది విను! అది వింటే మరి నీవు కోపించవు. నేను చాటున ఉండి నిన్ను చంపినందుకు నాకు మనస్తాపం కలగడంలేదు. ఏమంటావా బోయలు చాటుగాగాని, నీటుగా గాని ఉండి వల లొగ్గి మృగాలను పట్టారు. అవి పారిపోతున్నా సరే, నిలబడి ఉన్నా సరే, పెంపుడుమృగాలతో పోరాడుతున్నా సరే, మెలకువతో ఉన్నా సరే, మెలకువ లేకున్నా సరే, చివరకు పొట్లాటలో వెనుదిరిగి పారిపోతున్నా సరే, మాంసం తినేవాళ్లు వాట్లను వధిస్తారు. ఇం దేమీ దోషం లేదు. ధర్మజ్ఞులైన రాజర్షులు వేటాడతారు. ఆ వేటాట పేరుతోనే నిన్ను నేను బాణంతో కొట్టాను. నీవు శాఖామృగానివి. నీవు నాతో తలపడకపోయినను మరొక్కళ్లతో తలపడివున్నా నిన్ను నేను చంపక్కు. ఓ వానరశ్రేష్ఠా! రాజులు ధర్మదాతలు, జీవనప్రదాతలు. అటువంటివాళ్లను తిట్టరాదు. నీవు ధర్మమంటే ఏమిటో తెలియక కోపమ్మీద నా మీద తప్పు వేస్తున్నావ్. నేను కులాగతమైన ధర్మాన్నే పరిపాలించాను. (కిష్కింధ- ౧౧.)

వాలి క్షమాపణ

రామా! నీవు ఏమన్నావో అదంతే. సంశయం లేదు (౪౫). గొప్పవాళ్లముందు కొద్దివాడు ఏమి చెప్తాడు? నేను అప్రియం పలికాను. దాంట్లోకూడా తప్పు ఎన్నవద్దు. నీవు ధర్మజ్ఞుడవు. ప్రజల హితవు చేసేవాడివి. దోషదండాలు నీకు బాగా తెలుసు. (౪౭) నేను మహాపాపిని అనేమాట నాకు తెలిసింది. నాకు ధర్మంప్రసాదించు (౪౮) తార వలదన్నా నీచేతిలో చద్దామని సుగ్రీవుతో తలపడ్డాను. (౫౭ కిష్కింధ)

ఈ వాక్య సముదాయంలోంచి వాలి రాముల ధర్మాధర్మాలకు సంబంధించిన విషయాలను విడదీదాం.

వాలి అభియోగం

(1) (అ) వాలి రామరాజ్యంలో ఉపద్రవమేమీ చేయలేదు. అతనిమీద కత్తి కట్టలేదు. వీరి కేమీ లావాదేవీ లేదు.

(ఆ) వాలి రాముల ప్రకృతులు వేరు వేరు. ఒకడు వనచరుడు. ఒకడు పురనగరుడు. ఒకడు ఫలమూలభోజి. మరియొకడు అన్నభోజి. ఇంకా వీరివీరి స్వార్థాలు వేరు వేరు.

భూమికోసంగాని ధనంకోసంగాని రాజులు దండెత్తడం కద్దు. రాముడికి ఈలోభం లేదు. అసంగతి అతనివేమంవల్లనే తెలుస్తుంది.

(2) రాజులు మాంసంకోసం వేటాడతారు. కాని కోతిమాంసం ఎవరూ తినరు.

(3) రాముడు అధర్మయుద్ధం చేశాడు.

రాముని సమర్థనం

(1) వాలి రుమను అపహరించాడు. దాని! శిక్ష వధ. కిష్కింధ రఘువుల ఏలుబడిలోనిది. ప్రకృతం భరతుడు రాజు. అతనితరపున రాముడు వాలిని దండించాడు.

రాముడు స్వార్థంకోసం సుగ్రీవునితో సంధి చేసుకున్నాడు. 'తాను వాలిని చంపి పెట్టేట్టూ, అతడికి పట్టంకట్టేట్టూ, అతని భార్యను అతనికి ఇప్పించేట్టూ అందుకు ప్రతిఫలంగా సుగ్రీవుడు సీతను తీసుకురావడంలో సాయపడేట్టూ, రావణుడిమీదికి దండు నడిపేట్టూ ఈ ప్రకారం ఐ తీరాలి కాబట్టి రాముడు వాలిని చంపాడు.

(3) రాముడు మాంసంకోసం వాలిని చంపలేదు. అది వేట.

(4) పశువులను వేటాడడంలో ధర్మాధర్మాలులేవు. కాబట్టి ఇది అధర్మయుద్ధం కాదు. (యా. భాస్కరరామాయణం)

(1 అ.)

వాలి రామరాజ్యంలోకి వెళ్లి ఉపద్రవమేమీ చేయలేదు. ఇక్కడ Lese Majest ఏమీ లేదు. రామునికి రాజ్యలోభ మేమీ లేదు. రాముడు వీట్ల కేమీ జవాబు చెప్పలేదు. 'నీవు నీతమ్ముని భార్యను అపహరించావు. ఈశిక్షకు చంపడమే. శిక్ష. కిష్కింధ మా Jurisdictionలోది. కాబట్టి నిన్ను శిక్షించాను.' ఇది రాముని జవాబు.

కిష్కింధ ఇక్ష్వాకుల ఏలుబడిలోని దని రాముడు చెబితేనేగాని మనకు తెలియదు. రామసుగ్రీవుల Pact లో ఈసంగతి లేదు. తనను రుజువు చేసుకునేవేళ రామునినోట వచ్చిన ఈమాట నమ్మకం కలిగించదు.

పూర్వపురాజులుగానీ ఇప్పటిరాజులు గానీ—'నీరాజ్యమ్మీదికి నే రాలేదు; నా రాజ్యమ్మీదికి నీ వెందుకు వచ్చావంటే? 'నీ రాజ్య మెక్కడ? నీకో రాజ్యంకూడా నా? ఇదీ నారాజ్యమే' అని అంటారు.

ఐతే రఘువు దిగ్విజయం చేసి (రఘువంశం ప్రకారం) రాజు లందరిదగ్గరా కప్పం పుచ్చుకొన్నాడనేమాట గుర్తువస్తే అది వాల్మీకికికూడా అభిప్రేతమైతే ఇది Imperialistic policy కిందికి రాదేమో అని అప్పటికీ సందేహం కలగుతుంది.

అ

వాలి కోతి. రాముడు మనిషి. వీరిస్వార్థాలు వేరువేరా? అంటే కాదు. సుగ్రీవుని భార్యను వాలి అపహరించాడు. రాముని భార్యను రావణుడు అపహరించాడు. సుగ్రీవునికి రాజ్యం లేదు రాముడికి లేదు. వీరిద్దరూ ఒకచోట కలిశారు. అగ్నిసాక్షిగా నేస్తం కట్టారు. రాముడు వాలిని చంపితే సుగ్రీవుడు రాముడికి సాయంచేసేట్టు Pact చేసుకున్నారు. రాముడికి సీత స్వార్థం. వాలికి ప్రాణం స్వార్థం. ఈరెండు స్వార్థాలకీ సంఘర్ష. 'సరే బాగానే వుంది. ఆచంపేది చాటుగా చంపడ మెందుకు?? అనే శంక మిగిలిపోతుంది.

౨-3

రాముడు వాలిని మాంసంకోసం చంపలేదు. అది వేట. వేటలో ధర్మాధర్మాలు లేవు. 'ప్రమత్తా నప్రమత్తా న్వా నరా మాంసాశినో భృశమ్ (18-39 కి) మాంసం తినేవాళ్లు జంతువులు ప్రమత్తాలైనా అప్రమత్తాలైనా చంపుతారు' ఈవిషయంలోకూడా 'మాంసాశి'పదంవల్ల మాంసంకోసం అని అర్థభానం అవుతుంది. కోతిని తినరే.

రాము డిల్లా స్వార్థంకోసం అధర్మయుద్ధం చేసి వాస్యుద్ధంలోకూడా వాలిని ఖూనీచేశాడు. ఓడిపోయి వాలి అంటాడు:

ప్రతివక్తుం ప్రకృష్టే హి నాపకృష్టస్తు శక్నుయాత్. 18-463.

పెద్దవాళ్లముందు కొద్దివాడు ఏమిప్రత్యుత్తరం చెప్తాడు?

ఈశ్లోకానికి ఇదే అర్థమయితే ఈఘట్టంలో కొన్నిశ్లోకాలు ప్రక్షిప్తాలని అనవలసి వస్తుంది. 'శరణాగతి' పోతుంది. రసానికి రాదు. అందుకని

'ప్రత్యుత్తర మే చెప్పలేకపోతే స్తోత్రం చేయులే'నని వేరే చెప్పాలా?' అని వ్యాఖ్యాతలు ధ్వని తీశారు. (కావ్యార్థాపత్తి)

పూర్వాపరసందర్భాలను జాగ్రత్తగా పరిశీలించి-ఇక్కడ కథాప్రవాహం సూటిగా పోయిందో సుడిసుండాలతో పోయిందో అందరూ ఆలోచించాలి. (ముందు)

ఇండో చైనా విజ్ఞాన వికాస ప్రణాళికనుసరించి చైనా విశ్వవిద్యాలయాల్లో పరిశోధనచేయుటకు 10 మంది భారతీయవిద్యార్థులను చైనాకు పంపటానికి సర్ మారిస్ గ్వయర్ జాతీయ సాంస్కృతికసంస్థలు సెలక్షన్ బోర్డు నిశ్చయించినది. చైనానుంచికూడా 10 మంది చైనావిద్యార్థులు ఇండియాకు యిదే ఉద్దేశంతో రానున్నారు

* * *

జర్మనీ ఒకరహస్య ఆయుధాన్ని కనిపెట్టిందని కొన్నివారాలనుంచీ వదంతులుగా నున్నవి. ౯ మైళ్లు చుట్టుకొలతగల్గిన ప్రదేశాన్నంతా భస్మంచేయగల బాంబును జర్మనీ కనిపెట్టిందనీ యిదే అరహస్యాయుధంఅనీ స్పెయిన్‌లోని పత్రికు బర్లిన్‌వలేఖరిరాస్తున్నాడు

చదరంగము

మధ్యదశ

శ్రీ భట్లపెనుమర్తి రామకృష్ణారావు

చదరంగంలో—మరియే యితర ఆటలోగాని—ప్రధాన లక్ష్యాన్ని గుర్తుంచుకొని వ్యవహరించాలి. చదరంగంలోని లక్ష్యము యెదుటిరాజుకు మహా చెప్పి రాజును బంధించివేయటం. మహా లేకుండా రాజుకాని మరియే యితరకాయగాని ఆడేందుకు గడే లేకుండా చేస్తే అది తట్టు (Stalemate) అంటారు. ఈ పరిస్థితి ఆట సమానంక్రింద లెక్కవేస్తారు. రాజుకు యెడతెగని మహా (Perpetual check) చెప్పి రాజు ఆడినగడిలోకే ఆడి ఆట సాగకుండా ఉండే పరిస్థితినికూడా సమానంగానే లెక్కించి తీసివెయ్యటమే ఆచారం. కనుక ఆట జయప్రదంగా ముగించాలంటే రెండు మరతులు నెరవేరాలి. 1. రాజుకు మహా చెప్పడం. 2. రాజును కదపడంవల్లగాని మహా చెప్పినజంతువును చంపడంవల్లగాని మరియే యితర విధంగాగాని మహాను తప్పుకోకుండా చేయటం. ఈలక్ష్యాన్ని నెరవేర్చేందుకే ఆటప్రారంభంనుంచీ వేసే యెత్తులూ ప్రతియెత్తులూనని వేరే చెప్పనక్కరలేదు.

ప్రతి అంతిమలక్ష్యానికీ కొన్ని తక్షణ లక్ష్యాలుంటాయి. ఎదుటిపక్షంలోని ఎక్కువ కాయలు చంపి తనసేనను అధిక బలవంతంగా చేయుటకు, పెంపోలు యెక్కువగా సాధించి తనకాయల విన్యాసం యెక్కువ చేయటం మొదలైనవన్నీ తక్షణ లక్ష్యాలలో జేరుతవి. కాని స్థూలంమీద ఆటను చూడు దశలుగా విభజించి పరిశీలించేటప్పుడు లక్ష్యసాధనకు యింకొక విధంగా పునాదులు వేస్తారు. ప్రథమదశలో, ఆదశ పూర్తిఅయి ఆట మధ్యదశలోకి వెళ్లేసరికి తనఆట పైచేయిగా ఉండేటట్లు చేయటమే తక్షణ లక్ష్యము. మధ్యదశేవరకూ కూడా ఆట సమానంగా సాగినప్పుడు ఆదశ పూర్తిఅయి అంత్యదశలోకి ఆట జరిగేసరికి తనకు ప్రయోజనకరంగా ఉండేపరిస్థితి సంపాదించడం తక్షణలక్ష్యము. మధ్యదశలోనే ఆట బలవత్తరంగా ఉంటే యీసమస్య బయలుదేరదు. ఇటువంటి ఆట మధ్యదశలోనే ముగిస్తుంది. కాని మధ్యదశలోకూడా ఆట సమానంగా సాగి పెనుగులాట దీర్ఘమైనప్పుడు బయలుదేరుతుం దీసమస్య.

అంత్యదశలోని నియమాలు ఇండియన్ ఆటలోనున్నూ అంతర్జాతీయ ఆటలోనూ చాలా తేడాగా ఉన్నాయి. ఇండియన్ ఆటలో, యెదిరిబలానికి జంతువు లేనప్పుడు మహా చెప్పకూడదు. ఏబంటైనా మంత్రిగా మారదు. ఈరెండు ముఖ్యతేడాలవల్ల అంతిమదశలో ఆటకూడా చాలా తేడాగా ఉంటుంది. ఈదృష్ట్యా మధ్యదశలోని ఆటకూడా—ఆదశలో ఆట పూర్తికానప్పుడు—భేదిస్తుంది. పైదశలో మంచి పరిస్థితికి లోగడదశలోనే పునాదులు వేసి ఆడటానికి క్రిందటివారం ప్రదర్శించిన ఆలిఖేను, లీలెంథాల్‌గార్ల ఆటే మంచి ఉదాహరణ. ఈ యాట 1939 సం॥లో హేస్టింగ్సుపట్టణంలో ఆడబడింది.

18 ఎత్తులైన తర్వాత పరిస్థితి క్రింది పటంలో చూపబడింది.



ఆటలోని పన్నుగడను పరిశీలించే ముందు పరిస్థితిని సరిగా గమనించవలసి యుంటుంది. నల్లరాజు కోట కట్టింది. తెల్ల రాజు కోట ప్రవేశించలేదు. కాయలబలం సమానంగానే వుంది. కాని యిప్పుడే అనగా 18 యెత్తులోనే మంత్రి నల్లరాజు ఏనుగు బంటును అధికంగా చంపింది. తర్వాత నల్ల రాజు గుర్రపుబంటు గుర్రంమీదకు, మంత్రిమీదకూ పగగా వుండేటట్లు జరుపబడింది. రెండు జంతువులలోనూ యే ఒక్కటీ పోకుండా తప్పించుకొనేందుకు మార్గాలు లేకపోలేదు.

19. గు × శ+ మ × గు

20. మ.మ2

ఇదొక్కటే పద్ధతి సరిగా ఉన్నట్లు కన్పిస్తుంది. రెండవపద్ధతి:

19. మ గ4

కొద్దిగా ముందాలోచనచేసేవారికి యెత్తు ప్రమాదకరంగా కన్పిస్తుంది. నల్ల ఏనుగకు కాపులేనప్పటికీ, 19.....బ × గు

20. మ × ఏ ఆడితే మంత్రి బ్రతికి బయటపడే పరిస్థితి లేదు. ఎందుచేతనంటే

20. మ × ఏ...శ.ఏ5+

21. శ శ2...గు.శ3

ఇప్పుడు మంత్రిని రక్షించాలంటే ఒక్కటే గడి.

22. మ.గు7...ఏ.గు1

23. మ.ఏ6. శ.గు4

ఇప్పుడు మంత్రికి గడి లేదు.

కాబట్టి రెండోపద్ధతి సరియైనదిగా కన్పించదు. మొదటిపద్ధతి అనగా 19 గు × శ+ ఒక్కటే సరిగా ఉన్నట్లు కన్పిస్తుంది. కాని ఈ లెక్కంతా వేసి ఆలిఖేను రెండవ పద్ధతే అవలంబించడానికి నిశ్చయించుకొని 19 మ.గ4 ఆడాడు! మంత్రి చావటంతోనే అతడాలోచన ఆగలేదు. తర్వాతి అనగా ఆట అంతిమదశలో యేవిధంగా తయారవుతుందో కూడా అతగాడాలోచించాడు. 21 ..... గు శ3 అయిన తర్వాత 22 మ + ఏ ఆడి, మంత్రి పోయిన తర్వాత శ + శ ఆడితే, యేర్పడే పరిస్థితి యేది? తనబలంలోనుంచి మంత్రి, గుర్రము రెండూ పోతే యెదటిసేనలో రెండు ఏనుగులూ ఒకగుర్రం పోతున్నాయి తనబలంలో రెండుఏనుగులూ, శకటూ మిగుల్తున్నాయి. శకటుకు గుర్రాన్ని సమానంగా తీసివేసినప్పటికీ యెదుటిమంత్రికి తన రెండే గుర్రాలు నిలుస్తున్నాయి. అన్నిటికంటె ముఖ్యమైన విది. తనరాజు యేనుగు బంటుగా అడ్డగించే బంట్లేదీ లేదు. దీనికి తన యేనుగు పోటీగా ఉంది. ఈపరిస్థితి ఆట విజయానికి తోడ్పడుతుంది. ఇంత ఆలోచనచేసి, తనమంత్రిని బలియివ్వటానికి నిశ్చయించుకొనియీ ప్రపంచవీరుడు 19. మ. గు4! ఆడాడు. ఎంత ఆలోచనా లేకుంటే ప్రపంచవీరత్వ బిరుదాన్ని సంపాదించగలిగాడు?

ఆట సాగిన విధానం క్రిందటివారం ప్రచురించాము.

ఊళ్లో ముచ్చట్లు

భూమి గుమ్మడిపండువలె గుండ్రంగా ఉన్నదని బళ్లో జాగ్రఫీ మాస్టరుగారు జాగ్రత్తగా శ్రద్ధగా బోధించారు. జాగ్రఫీ అంటేనే భూగోళశాస్త్రం అని అర్థం. భూగోళం-అంటే భూమి అనే గుండ్రనివస్తువు. అందువల్ల భూగోళశాస్త్రపాఠం ప్రారంభించేటప్పుడు "ఓం భూః" అన్నట్లుగా గాయత్రీ మంత్రం ఏమిటంటే, "భూమి గోళాకారం బువం బరసు" - కాని యీసూత్రం, ఈ సిద్ధాంతం ప్రత్యక్ష ప్రమాణంగా ఋజువుచేసినవాడు కొలంబస్ అనే మహానుభావుడు. మనము ముక్కుకు సూటిగా ప్రయాణం చేస్తే బయలు దేరిన తావుకే వచ్చి చేరగలము. భూమి గుండ్రంగా ఉన్నదిగనుక ఆప్రకారంగా వచ్చి చేరవలెను. ఆవిషయం ఋజువు చేయడానికి చాలాకాలంక్రిందట కొలంబస్ మహాశయుడు యూరోపుఖండంనుంచి ఇంకా పశ్చిమంగా అట్లాంటికుక్క సముద్రం మీద ముక్కుకు సూటిగా ప్రయాణం చేస్తే ఇండియాకు చేరగల వని వెళ్లాడు. కాని త్రోవలో తలవనితలంపుగా అమెరికాఖండం తగిలింది. అక్కడ ఉన్న ఆటవిక జనులే భారతీయులని అనుకున్నాడు. అదే ఇండియాదేశం అనుకున్నాడు. ఇప్పటికీ వాళ్లని ఎర్ర ఇండియనులని అంటారు. కాని, ఆఖరుకు అది అమెరికాఖండం అని గ్రహించాడు. అదికూడా దాటి, ఆటుతర్వాత పసిఫిక్కు సముద్రంకూడా దాటి ఇంకా పశ్చిమంగా పోతే, ఆఖరుకు ఇండియా దేశం వచ్చింది. కాబట్టి ఐరోపా ఖండంనుంచి సూటిగా తూర్పుగా ప్రయాణం చేసినప్పటికీ ఇండియాకు చేరగలమనీన్నీ, అయిరోపాఖండంనుంచి సూటిగా పశ్చిమంగా పోయినప్పటికీ ఇండియాకు చేరగలమనీన్నీ అయిరోపాఖండవాసులు గ్రహించారు. ఈవిధంగా అయిరోపా ఖండంనుంచి తూర్పుగా ప్రయాణం చేసినా, పడమరగా ప్రయాణంచేసినా ఇండియాకు చేరగలం గనుక, భూమి గుండ్రంగా ఉన్నదని నిర్ణయించారు. కనుక యూరోపుఖండంలోని యూరోపియనుజాతులవారు యీ భూప్రదక్షిణాలు ఎందుకు చేశారో ఇప్పుడు బోధపడుతోంది. మహమ్మదీయులు, మక్కాకైపు చూపు నిల్పినట్లుగా, హిందువులు సూర్యున కెదురుగా నిల్చి అర్ఘ్యమిచ్చినట్లుగా, యూరోపుఖండవాసులందరూ ఇండియావైపు తిరిగి 'సర్వాభీష్టసిద్ధిరస్తు' అని ధ్యానం చేస్తూ ఉంటారు.

ఈ మహా సంగ్రామం అంతా ఎందుకు కలిగింది? సామ్రాజ్యకాంక్షవల్ల కలిగింది. యూరోపియనురాజ్యాలన్నింటిలోను ఆంగ్లదేశానికే అఖండమైన బ్రహ్మాండమైన అసమానమైన సామ్రాజ్యం ఉంది. ఫ్రెంచివారిదికూడా పెద్ద సామ్రాజ్యమే. బ్రిటిష్ సామ్రాజ్యమే అన్ని సామ్రాజ్యాలకన్నా పెద్దది. బ్రిటిష్ సామ్రాజ్యంలో చాలా పెద్ద ఖండం యీ భరతఖండం- భారతదేశాన్ని బ్రిటిష్ సామ్రాజ్యంలోనుంచి మినహాయిస్తే బ్రిటిషుసామ్రాజ్యం సామాన్యరాజ్యంగా సన్నగిల్లుతుంది. కాబట్టి యూరోపియనుజాతులవారికికూడా సామ్రాజ్యదాహం బ్రిటిషుసామ్రాజ్యం చూస్తే కలుగుతోంది. ఇండియాను చూస్తే ఎంతమందికో కన్నెర్రగా ఉంది—అందుకే అక్కడ రణరంగం అంతా ఎర్రగా రక్తప్రవాహమవుతోంది

ఈమహాసంగ్రామానికి జన్మస్థానం అయిరోపాఖండం. కాని, దానికి సమస్త వస్తువాహనాలూ ఇచ్చి సంగ్రామాన్ని భరించేది అమెరికాఖండం. కాని, యీ వివాదానికి న్యాయ్యకారణమైన ఆస్తి ఆసియాఖండం. ఆసియాఖండంలో ముఖ్యమైనభాగం ఇండియా. ఈవిధంగా యూరోపుఖండం సరాసరి ఇండియాకున్న యూరోపుఖండం అమెరికా మీదుగా ఇండియాకున్న సంగ్రామరంగం కూడా వ్యాపిస్తోంది. అమెరికాప్రెసిడెంటయిన రూజువెల్టుగారు యీ యుద్ధతంత్రం భూగోళ మంతటను సుండ్రంగా ఆవరించి ఉన్నదని పెక్కుమార్లు నొక్కి వక్కాణిస్తున్నారు.

అంతేకాదు. భూమి గుండ్రంగా ఉండడం చేత, మన ఇండియాకు తూర్పుగా పోయినప్పటికీ శత్రుమండలి కన్పిస్తోంది. అటు పడమరగా పోయినప్పటికీ శత్రుమండలి కన్పిస్తోంది. అటు తూర్పువైపునుంచిన్నీ మనకు మిత్రమండలిసహాయం వస్తోంది. ఇటు పడమటివైపునుంచిన్నీ మిత్రమండలిసహాయం వస్తోంది. మన మేలు కోరి మన దేశానికి రానున్నారనుని శత్రువులైన జపానువారు కూడా మన మిత్రమండలివలె నటిస్తున్నారు. ఆసియాఖండం ఆసియాఖండవాసులదేగాని ఇతరఖండవాసులకు సంబంధం ఉండకూడదని వాదించే జపానువాళ్లు జర్మనీవాళ్లతో ఏకమై అక్షరాజ్యకూటంలో ఎందుకు చేరారు? మిత్రమండలి ఎవరో శత్రుమండలి ఎవరో మనకు తెలియకుండా ఉంది. రేడియో పెట్టె పిడిని సుండ్రంగా తిప్పుతూ ఉంటే ఏదో ఒక ప్రసంగం అటు తూర్పువైపు కుండియో, ఇటు పడమటి వైపునుండియో విన్పిస్తూఉంటుంది ఎవరు మాట్లాడినా, మన మేలు కోరుతూ ప్రసంగిస్తారు. ఈ రేడియో లన్నీ వింటూఉంటే మరింతగందరగోళంగా ఉంటుంది. ఎందుచేత? భూగోళం సుండ్రంగా ఉండటంవల్లనే.

'యుద్ధం ఎట్లా ఏవిధంగా ముగియగలదనే విషయంలో నాకు గాని, మన్యుష్యులోనికి గాని ఏ విధమైన సందేహమున్నూ లేదు' అని ఇటీవల హిట్లరు అన్నాడు. కారణ మేమిటంటే, హిట్లరు బాల్యంనుంచీ భూగోళశాస్త్రాన్ని ప్రత్యేకాభిమానంతో చదువుకొన్నాడు. ముక్కుకు సూటిగా వెనుకా ముందూ చూడకుండా పోయేవాడు యథాస్థానమునకే వచ్చి చేరగలడు. హిట్లరుకూడా ముక్కుకు సూటిగా పోయేమనిషి. తన కెంత తోచితే అంత చేస్తాడుగాని, తన మంత్రులతో కూడా సంప్రతించడు. అందువల్ల భూగోళశాస్త్రసూత్రం ఆతనికి బాగా తెలుసు. తాను తప్పక యీప్రపంచదిగ్విజయయాత్ర చేసిచేసి చివరకు బయలు దేరినచోటికే వచ్చి చేరుతానే విషయం తెలియని తెలివితక్కువవాడు కాడు. ప్రస్తుతం మన్యుష్యులోనికి ఇతడే ముక్కుకు దారంకట్టి ముక్కుకు సూటిగా తనతో తీసికొనిపోతున్నాడు. కనుక, ఇద్దరికీ ఒక్కటే గమ్యస్థానం.

ఇకివర కొకమారు హిట్లరు ఉపన్యసించినప్పుడు ఇంకోవిషయంకూడా అన్నాడు. వర్సెల్సుసంధిపత్రాన్ని మొదటినుంచి చివరకున్ను చివరనుంచి మొదటికిన్ని చదివి చూచానన్నాడు. కనుక ఆతనికి సంధిపత్రం అసేది ఎటునుంచి చదివినా ఒక్కరీతిగానే ఉంటుంది. సంధిపత్రాలు ఆతనికి బోధపడవు. యుద్ధంలో విజయ మనినప్పటికీ, అపజయ మన్నప్పటికీ ఒక్కరీతిగానే కన్పించవచ్చు - ఈరోజువరకు అదేవిధంగా, క్రిందపడినప్పటికీ మీసం మన్నుకాలేదనే అంటున్నాడు. ఇటలీ మిత్రసేనలవళ మవుతున్నామనుకొంటూ మావళంలోనే ఉన్నాడని చాటిస్తున్నాడు.

ఇంతకూ, ఇన్ని అగ్నిగోళాలు, వారూ వీరూ తయారుచేయడం ఎందుకు? ఈ అగ్నిగోళములన్నీ ఖగోళంనుంచి భూగోళంమీదకు వేసి ఇంత గందరగోళం యీ మిత్రమండలివారూ, యీ శత్రుమండలివారూ చేయడం ఎందుకు? భూమి గుండ్రంగా ఉండటవల్లనే. యూరోపియనులకు ఎటువైపునుంచి చూచినా ఇండియా కన్పిస్తోంది గనుక రాజ్యాలు జయించినా సామ్రాజ్యాలు జయించినా వెంటవచ్చేది పూజ్యం అనే జ్ఞానమార్గంలోకానికి త్యాజ్యంగా ఉంది. అందుకనే "చచ్చుచు బుట్టుచున్ మరల చర్వితచర్వణులైనవా" రందరూపంసారచక్రంలో సుండ్రంగా తిరుగుతున్నారు. భూమి గుండ్రంగా ఉన్నట్లుగానే బుద్ధికూడా గుండ్రంగా పూర్ణానుస్వారముగా ఉంది. అందుకనే ముక్కుకు సూటిగా పోతుంది. హింసను హింసవల్ల జయిస్తా నంటుంటిగాని అహింసవల్ల జయించవలెనని గ్రహించరు. అది గ్రహిస్తే యీ ఆయుధాలన్నీ అంతర్ధానమవుతాయి. విల్లంబు లెందుకు బాంబు లెందుకు? 'సర్వప్రహరణాయుధాయ ఓన్మథిత' అని ఒక్కనమస్కారం చెయ్యవచ్చు

కారే రాజులు రాజ్యముల్ గెలువరే
గర్వోన్నతిన్ జెందరే
వారేరీ! సరిమీటగట్టుకొని పోవంజాలిరే?

భావసంచారి

రు 500 లు బహుమతి

సిద్ధశక్తికవచ

దీనిని వాడటంవల్ల మీరు ప్రేమించు భార్యగాని, భర్తగాని మీకు వశ్యులవుదురు. వర్షకం, సౌఖ్యం, పరీక్షలు, ఆరోగ్యం, అభివృద్ధి, మంచి ఉద్యోగం, ప్రేమ వ్యవహారాల్లో జయం. రాజాస్థానమున మర్యాద, పేరు ప్రతిష్టలు; అనుకున్నట్లు వివాహం అయి భవిష్యత్తుకు ఒక అండగా వుండును. పిల్లలు కావా లనుకొనువారు రెండు కవచాలను ధరించాలి. ఒకటి పురుషుడు రెండవది స్త్రీ. వెల. రాగికేసు రూ 1-15-0. వెండికేసు రూ 2-12-0.

అసత్యమని ఋజువు చేయుచో రూ. 500/- లు బహుమతి. అది నిరుపయోగమగుచో వెల వాపసు చేయబడును. 11 (2-124)

SHRI ANAND SWAMI,
Post Box 61 (A. P. M.LAHORE)

నవయౌవనము

ధాతుపుష్టికి, కామశక్తికి రమణవిలాసినియుక్తమైనమందు పౌర్యమువృద్ధిపరచి ఎల్లరకును దాంపత్యజీవితమున ఆనందము కలిగించును. డబ్బా రు 1. మదనమంజరి ఫార్మసీ, 184 వైదాలుదారు, మద్రాసు కేంద్రము:—ధనలక్ష్మి అండు కో.

శాఖనిధాన:—లక్ష్మీనారాయణ అండ్ కో, మెయిన్‌రోడ్డు, పాలకొల్లు.—రాంకో ట్రేడింగు కంపెనీ.

కొడికొండ.—నేటివు డాక్టరు పానకాలుగారు.

కడుకు.—సూర్యలక్ష్మం అండ్ సన్సు.

ఏలేశ్వరము—తేలప్రోలు నారాయణమూర్తి & సన్సు,

అనంతపురం—కె. సాంబయ్య, జార్జిపేట.

జండు బాలామృతం

బలహీనమైన బిడ్డకు పుష్ట

అరేబియన్ నైట్సు కథలు

రెండవ ముసలివాని కథ

[అనువాదం : శ్రీ॥ శ్రీ॥ బసవరాజు వేంకట అప్పారావు]

ఈ రెండు కుక్కలును నా అన్నలు. వస్త్రములతో నావద్దకు వచ్చి, "ప్రభూ మాతండ్రి మరణించు నప్పుడు నీవు దయార్ద్రహృదయుడవేని నా విన్నపమాలకింపుము. నీవు నన్ను వివాహమాడి, మంచివస్త్రముల నిచ్చి, స్వదేశమునకు దోడ్కొనిపొమ్ము. కాని నన్ను మిగుల నుర్యాదగా చూచుచుండెద ననిమాత్రము వాగ్దానము చేయవలయును. నే నెప్పటికైన నీ కుపకారము చేయగలదాన" నని వేడుకొనగా, నే నందులకు సమ్మతించితి, ఉచితరీతిని గౌరవించితిని. మే మెల్లరము నౌకాప్రయాణము చేయుచున్న సమయమున రాత్రిందివములు నా కామెవద్దనే గడచిపోయినవి. ఆ కాలమున నా అగ్రజులతోనైన మాట్లాడలేదు. నానాటి కామెపై నాకు ప్రేమ మతిశయించుచుండెను. అందుచే నాపైన వారికి నసూయ్యి పొడమి, మమ్ముల నిరువుర నంతకు నొందించి, అస్తివంతను చేపట్టరలె నని కుట్రచేసిరి. ఒకనాటి రాత్రి మే మిరువురము గాఢనిద్రాపరవశులమై యుండగా, వారు మమ్ములను కాలునేతులు గట్టి సముద్రమధ్యమున పడద్రోసి తనివిజెందితి రు దారిని వెడలిపోయిరి. ఆసమయమునకు నాభార్య మేల్కొని, స్త్రీభూతమును తన నిజరూపము దాల్చి, నన్నొక ద్వీపమునకుజేర్చి కాపాడెను. మరునాటి ఉదయమున నేను లేచినతోడనే ఆమె నా దరిజేరి రాత్రి జరిగిన ఘోరకృత్యమును, తాను గావించిన యుపకృతిని నాకెరుకపరచి, నా అన్నలపై పగదీర్చుకొనక మానని గట్టిపట్టు పట్టెను. నేను నాచరిత్రము నంతను ఆమెకు తెలిపి, వారిని రక్షింపుమని వేడుకొంటిని. కాని ఆమెమనసు తిరిగినది కాదు. "నే నిదిపోయి వారున్న ఓడను సముద్రములో ముంచివేసెదను"అని ఛీకరముగ పలికెను. కొంతవడి నేను మంచిమాటలచే కోపమును తగ్గింపకలిగితిని. అంతట నామె నన్నెత్తికొని, నాయింటి ముంగిట జడిపివైచెను. నేను దాచియుంచిన ధనము

[6 వ పేజీ చూడుడు]

వాల్మీకికి వ్యాసులవారి జవాబు

(గత సంచిక తరువాయి)

శ్రీ వేలూరి శివరామశాస్త్రి

వాల్మీకి వాలిని వధించిన, (Abduction) కేసు పెట్టి రాముని చేత శిక్ష వేయించాడంటే రాముని నెత్తిమీద మనుస్మృతి పెట్టి అబద్ధం ఆడించాడని అనవలసివస్తుంది! ఎంచేతనంటే వాలి కోతి. రాముడిచేత 'ఓరికోతీ నీవేమీ చదువుకోలేదు, నీకోతిగుణం పోనిచ్చావ్ కావు.' అని అనిపిస్తాడు. మళ్లా రాముని చేత 'నీవు మృగానివి కాబట్టి నిన్ను చాటుగా చంపి నా తప్పులేదు' అనిపిస్తాడు! ఇటువంటి కోతిమీద మనుష్యులకు వర్తించే శిక్షాస్మృతిని ప్రయోగించడం ఏమిటండీ? హిందువులకు Muhammadan Law యే ఒప్పదే; కోతులకు స్మృతిప్రకారంశిక్ష యేమిటండీ?

కోతులా ?

రామాయణంలోని కోతులు కోతులా? వాలి, హనుమంతుడు, సుగ్రీవుడు, దధిముఖుడు...! వీళ్లచర్మమ్మీద దీర్ఘరోమాలున్నై. వీళ్లకు దంష్ట్రలున్నై. వీళ్ల ఊరికి సహాలలో, అడవులలో. వీళ్లు వేళ్లూపెల్లంకులూ కాయలూ పుష్పాలూ తింటారు. తప్ప తాగుతారు. ఈ చెట్టు మీంచి ఆ చెట్టుమీదికి, ఈపుట్టమీంచి ఆపుట్టమీదికి దూకుతారు. మధువనంలో వీళ్లు వేసిన అల్లరికి ఏపోల్జర్లూ చేయలేరు. వాలి ప్రాణాలు విడిచేటప్పుడు భయంకరమైన దంతాలు బయటికి కనిపించినై. వాలికూలాడిన తార బయలుదేరి వస్తుంది. అప్పుడు అంగదుడూ తారుడూ మొదలైనవాళ్లందరూ ఎందరో వస్తారు. మారాన్నుంచి రామలక్ష్మణులను చూచో చూడకో కోతులవలెనే భయపడి పారిపోతారు. ఆంజనేయులు వాల్మీకి భాషలో కపి, శఠబుద్ధి. ఇదినితోక ఆ బాలగోపాల విదితం.

వాలి

రాముడు వాలిని 'ఓరికోతీ! నీకు ధర్మార్థకామాలు ఏమి తెలుసు? నీ వెవరి దగ్గరా చదువుకోలేదు. పెద్దల శుశ్రూష చేయలేదు. నీకోతిగుణం పోనిచ్చావ్ కావు' అని అంటాడు.

తలంపు ఉండాలి; శక్తి ఉండాలి. ఫలానా వాళ్లు చెయ్యగూడదనే శాస్త్రాంతర నిషేధం ఉండకపోయినా ఉండాలి. అటువంటి వాడికి యజ్ఞం చేసే అధికారం ఉంటుంది. ఐతే యజ్ఞం చెయ్యాలి, అనేవిధిలో 'ఫలానా వాడు చెయ్యాలి' అని లేదు. ప్రతిప్రాణీ సుఖం కోరుకుంటుంది కాబట్టి పశుపక్షులకుకూడా అధికారం ఉంటుంది. అని శంకించుకుని వానికి శక్తిలేదు, అంగబల్లమనుష్యులకే అధికారం ఉంటుంది, వాళ్లలోకూడా ద్విజులకే ఉంది. అని ధర్మసూత్రం (6-1) చెబుతూంది.

జైమిని

ఇంద్రునికి యజ్ఞం చేసే అధికారం ఉందా? అంటే, లేదు. యజించడాని కీయింద్రుడికి మరో యింద్రుడెక్కడినుంచి వస్తాడు? కాబట్టి ఇంద్రుడికి కర్మాధికారం లేదు. పోనీ దేవాలుపబ్రహ్మవిద్యాధికారం ఉందా? అదిన్నీ లేదు. మధువిద్యలో సూర్యుడు ఉపాస్యుడు. 'ద్యులోకమనే వెదురులో అంతరిక్షమనే శేనపెరలో ఉండే సూర్యుడే దేవతలపు తేన' అని ఉపాసించాలి. ఆదిత్యుడు మరే ఆదిత్యుణ్ణి ఉపాసిస్తాడు? కాబట్టి దేవతలకు బ్రహ్మవిద్యాధికారమున్నూ లేదు. శక్తిలేదు కాబట్టి పశుపక్షుల్యారులకున్నూ కర్మజ్ఞానాలలో అధికారంలేదు. అనగా విధినిషేధాలు పశుపక్షుల్యారులకూ దేవతలకూ లేవు. జైమిని సూత్రంలో వాలిని రూపహారం చేరమోపి శిక్షించడానికి వీలులేదు.

బాదరాయణుడు

మధువిద్యాధులలో దేవాదుల కధికారం లేకున్నా బ్రహ్మవిద్యలో అధికారం ఉంది. ఇంద్రుడూ విరోచనుడూ బ్రహ్మవిద్యకోసం చదువుకున్నారు కదా!

వజ్రాల పిట్టు

శ్రీ దిగవల్లి వేంకటశివరావు బి. ఏ., బి. ఎల్.

పిట్టుగారు 21 తేదీన తన వుద్యోగాన్ని వదలి అడిసనుగారికి వప్పగించాడు. గాని లెక్కలన్నూ నగదున్నూ వప్పగించకపూర్వమే అడిసనుకు జబ్బుచేసింది. జబ్బుతోనే అతి వళంచేసుకొన్నాడు. పిట్టు అక్టోబరు 17 తేదీన బైలుదేర బోతూవుంటే అడిసను చనిపోయాడు. అందువల్ల పిట్టు అరోజున ఆగి 21 తేదీన బైలుదేరాడు. అడిసనుతరువాత చెన్నపట్నంపరిపాలన తన విరోధి అయిన ఫ్రేజరు చేతుల్లోకి తాత్కాలికంగా నైనా రావడం పిట్టుకు యిష్టంలేదు. అడిసను గవర్నరుగా వున్న 29 రోజులలోనే గవర్నరుగారి కవున్సిలుకు పిట్టుపైన ఒక ఫిర్యాదు వచ్చింది. కవున్సిలు సభ్యులైన విలియం ఫ్రేజరున్నూ తామస్ ఫ్రెడరిక్కున్నూ మూరప్ అనే ఒక దేశీయ వర్తకుడున్నూ కలిసి ఈపిట్టుగారు చాలా అన్యాయంచేసి ఒక మహా వజ్రాన్ని సంపాదించాడని కవున్సిలులో ఒక మహజరు దాఖలుచేశారు. ఈమహజరును గురించి తరవాత పిట్టుగారు తన మరణశాసనంలో ఉదాహరించినందువల్ల ఇలాంటివి వచ్చినట్లు బయటపడింది కాని లేకపోతే ఇది వున్నట్లే బయటపడేది కాదు. ఇప్పటికీ కూడా ఈ ఆర్జీ యేమైనదీ తెలియదు. పిట్టుగారే దానిని నశింపు చేయించాడేమో నని కొందరి అభిప్రాయం. ఇందుకోసమే కొన్నాళ్లు ఆగినా డని అంటారు.

పిట్టుగారు 1710 వ సంవత్సరంలో శరత్కాలంలో ఇంగ్లాండు చేరాడు. తన దేశం వదిలిపెట్టి పదమూడేండ్లైంది. ఈ మధ్యలో అతడు చాలా భాగ్యవంతుడైనాడు. అతడు లండనునగరము చేరగానే తూర్పు ఇండియా కంపెనీవారి డైరెక్టరుల కోర్టువారికోరికపైన వారి సభకు హాజరైనాడు. మొగలుచక్రవర్తిగారికి చెందవలసిన అపూర్వమైన ఒక గొప్పవజ్రం పిట్టుగారిదగ్గర వున్న దనిన్నీ దానిని వెంటనే మొగలు చక్రవర్తిగారికి పంపించవలసిన దనిన్నీ కర్నాటకనవాబు, దివాను సాదతుల్లాఖానుగారు వ్రాసిన ఒకి జాబునకు తగ్గుమా ఒకటి జతపరుస్తూ చెన్నపట్నం సెంట్ జార్జికోటలోని కంపెనీవారి కవున్సలు అధ్యక్షుడి దగ్గరనుంచి తమకు ఒకపుత్తరం వచ్చినదనిన్నీ సాదతుల్లాఖానుగారి ఉత్తరంలోని సంగతులు తమకు అర్థం కానంత తికమకగా వున్నదనిన్నీ అయితే ఆ వజ్రాన్ని వెంటనే మొగలుచక్రవర్తికి పంపించవలెనని అతడు కోరుతున్నాడనే సంగతిమాత్రం తమకు స్పష్టపడినదనిన్నీ కోర్టువారు చెప్పి సంజాయిషీ అడిగారు.

అంతట పిట్టుగారు ఇదంతా చెన్నపట్నంలో తన విరోధులు కుట్రచేసి వ్రాయించారనిన్నీ అందులో కెప్టెన్ సీటన్ ఒకడనిన్నీ తాను గొప్పగొప్ప వజ్రాలను కొన్నానని తక్కిన దేశీయులకు కొండెములు చెప్పినట్లు తనకు ఇదివరకే తెలిసినదనిన్నీ కంపెనీ డైరెక్టర్లకోర్టువారికి మనవి చేశాడు.

పిట్టుగారి సంజాయిషీ పత్రం

పిట్టుగారు తమకు తిరిగిరావాలని బయలుదేరిన ఓడ దక్షిణాఫ్రికాతీరాన్ని వున్న గుడ్‌హోప్ అగ్రానికి వచ్చేటప్పటికే అలస్యం అయి ప్రయాణం ఇంకా ఆలస్యం అయ్యేటట్టు తోచినందువల్ల పిట్టుగారు తిన్నగా లండనుకు పోకుండా నార్వే దేశంలో బెర్జనుకు పోయే ఓడమీద ఎక్కివచ్చి 1710 మే 30 తేదీన బెర్జను చేరాడు. పిట్టుగారు అక్కడ నున్నకాలంలో ఒకవేళ తాను ఆకస్మికమరణం పొందేయెడల తన కొమారుడి కివ్వగలందులకని పిట్టు వజ్రం తాను సంపాదించిన కథనుగురించి వ్రాశాడు. ఈ పిట్టు వజ్రాన్నిగురించి ఒక సంజాయిషీ వ్రాసివుంచడం మంచిదని కాబోలు అందుల్లాగ వ్రాశాడట.—

"నే నీ బెర్జను అనే ప్రదేశానికి వచ్చినప్పటినుంచీ నా మనస్సులో చాలా బాధగా వుంది. విలియం ఫ్రేజరున్నూ, తామస్ ఫ్రెడరిక్కున్నూ నల్లవర్తకులైన మూరప్పయున్నూ చెన్నపట్నంలో కవున్సిలు సభాయితులైన గవర్నరు అడిసను ఎదుట నామీద ఒక ఫిర్యాదును దాఖలు చేశారు. నేను ఒక అపూర్వమైన వజ్రాన్ని అన్యాయం చేసి సంపాదించానని అందులో వ్రాశారు. దీనివల్ల నాకు చాలావరకు నష్టము కలిగింది. నా ఆస్తికి పరపతికికూడా భంగం కలిగేటట్టు తోచింది. అందువల్ల ఆవజ్రాన్ని నేను ఎలాగ సంపాదించినదీ వ్రాసి నా దగ్గరవుంచుకోవడం మంచిదని తోచింది. ఒకవేళ నేను ఆకస్మికంగా చచ్చిపోతే నా పిల్లలూ, నేస్నేహితులూ యథార్థము తెలుసుకుని దుర్వార్తల నోళ్లు మూయించడానికి వీలవుతుందని కూడా ఇది వ్రాశాను" అని. ప్రారంభించి తాను వ్రాసినదంతా యథార్థమని ఏసుక్రీస్తు మీద ప్రమాణం చేశాడు.

తాను చెన్నపట్నం చేరిన రెండు మూడేళ్లలో అదేశంలో చాలా పెద్దవజ్రాలున్నాయని తాను విన్నాననిన్నీ తాను కొంటానని తనవద్దకు తెమ్మని వర్తకులను ప్రోత్సహించినాననిన్నీ అంతట జామ్‌చందున్నూ ఇంకా యితర వజ్రాల వర్తకులున్నూ 1701 డిశంబరు ఆప్రాంతంలో తన వద్దకు 305 మెంగెలీనుల ఎత్తుగల ఒక పెద్దరాయినిన్నీ మరి కొన్ని చిన్న రాళ్లున్నూ పట్టుకొని వచ్చారనిన్నీ మొదట అంత పెద్ద ఖరీదుగల రాయి తాను పుచ్చుకోదలచలేదు. గాని ఆవర్తకులు చాలాసార్లు వచ్చారనిన్నీ రెండు లక్షల వరహాలకు తక్కువ అయితే యివ్వమని వాళ్లున్నా ముప్పైవేలకన్నా ఎక్కువ యివ్వనని తాననున్నూ ఊగులాడినామనిన్నీ జాము చెందు తనతో కలిసివచ్చే వెంకటపెట్టి అనే వర్తకుడితో కలిసి 1702 ఫిబ్రవరిలో మళ్లీ తన దగ్గరకు వచ్చి తాను త్వరలో తన దేశానికి పోదలచినానని నిన్నీ ఆరాతిని ఒక లక్షవరహాల కిచ్చివేస్తానని చెప్పినాడనిన్నీ అతడిని కొన్నాళ్లైన తరవాత రమ్మని తాను చెప్పి కింద పెట్టిమీద పెట్టి బేరంచేయగా ఆఖరికి 55 వేల వరహాల కిస్తానన్నాడనిన్నీ తాను 45 వేలకు మొగ్గినాననిన్నీ అంతకంటె తాను ఎక్కువ యివ్వదలచక తన దగ్గరవుంచిన ఆవజ్రాన్ని వాళ్లకు యిచ్చి వేయబోతూవుంటే మళ్లీ బేరము పొసిగినందువల్ల ఆఖరికి తాను 48 వేల వరహాలిచ్చి ఆవజ్రాన్ని కొన్నాననిన్ని పిట్టు వ్రాశాడు.

ఈజాముచందుతో తాను చాలా బేరాలు చేశాననిన్ని తాను వచ్చేటప్పుడు అతని దగ్గర రెండు వేలవరహాలు అట్టే వుంచానని తాను ఏదైనా అన్యాయంచేసివుంటే నా సొమ్ము అతనిదగ్గర వున్నప్పుడు అతడు బిగపట్టకుండా వుంటాడా? తరవాత నేను అతడిని నమ్మేవాడినా? అని కూడా పిట్టు 1710 జూలై 29 వ తేదీన వ్రాసిన ఆనింతే మరణశాసనంలో వుదాహరించాడు. అంతే గాని, తన ఆస్తిగురించి జరగవలసిన ఏర్పాటులేమీ ఆ కాగితంలో లేవు! అందువల్ల ఇది కేవలమూ వజ్రాన్నిగురించి వ్రాసిన సంజాయిషీపత్రమే!! ఈ సంగతులన్నీ పిట్టు డైరెక్టర్లకోర్టువారికి తప్పకుండా చెప్పివుంటాడు. వారు అతనిమాటలు విశ్వసించి తనవద్దకు వచ్చిన వుత్తరాన్ని ఉత్తరప్రత్యుత్తరాల ఉపసంఘము, (కమిటీ ఆఫ్ కరెస్పాండెన్స్) వారికి పంపించారు. సాదతుల్లాఖానుగారు వ్రాసిన వుత్తరంయొక్క అంతరార్థం డైరెక్టర్లలో కొంతమందికి అర్థంకావడం లేదనిన్నీ చెన్నపట్నం కవున్సిలులో వుండేవారిలో కెప్టెన్ సీటను గారికి మద్దతు చేసేవారికేమైనా తెలియవచ్చునని నిన్నీ ఆ కమిటీవారు జవాబు వ్రాసి పంపారు. అంతటితో ఈ వ్యవహారం బుట్టిదాఖలైంది. పైన వ్రాసిన సంగతులను బట్టి పిట్టుగారు చెప్పిన సంజాయిషీలో ఈ సీటన్ సంగతి ఏదో వున్నదని స్పష్టం అవుతూ వుందికదా!

నీటన్‌గారు మోపిన నిందలు

ఈ కెప్టెన్ సీటన్ పిట్టుగారిమీద చాలా నేరాలు చెప్పినట్లు చెన్నపట్నం గవర్నరు కవున్సిలరికోర్టులోనే వున్నది. ఇతడు 1686 లో హిందూదేశానికి వచ్చాడు. ఇతడు కయాలీమనిషి. పైగా కొంచెము తాగుబోతుట. అందువల్ల కొంతమందితో పోట్లాడి చిక్కులు తెచ్చుకున్నాడు. చెన్నపట్నంలో పిట్టు గవర్నరుగా వున్నపుడు అతని ఆలోచనసభలో సభ్యుడుగా వుండిన తామస్ ఫ్రెడరిక్కు ఇతని అల్లుడు. పిట్టుగారు పెద్ద వజ్రాలను కొన్నాడని దేశీయుల కందరికి సీటను చెప్పినట్లు పిట్టుకు తెలిసింది. ఈ సీటను తనగురించి చాలా అన్యాయపుసంగతులు కంపించి చెపుతున్నాడనిన్నీ కిందటి రోజున తాను పిలిపించి అడిగితే అతడు ఘోరమైన అబద్ధాలు ఆడినాడనిన్నీ 1709 లో పిట్టుగారు తన కవున్సిలువారికి తెలియపరిచి తనకీ ఈసీటనుకూ జరిగిన సంభాషణను గురించి ఈకింది వివరణపత్రాన్ని దాఖలుచేశాడు.

"ఈరోజు ఆగస్టు 2 వ తేదీసాయంత్రం 5 గం. వేళ నేను నా ఆలోచన పుందిరంలో కెప్టెన్ సీటనుతో మాట్లాడాను. పాపయ్యను ప్రధాన దుబాషీగా చెయ్యడానికి నేను 500 వరహాలు లంచంపుచ్చుకొన్నానని నీవు అన్నావట యెందుకు అన్నావని నేను అడిగాను. తాను అలా అన్నమాట నిజమేనని నిన్నీ మీరు ఏమి చేసినా ఏమి మాట్లాడినా మీ నౌకరులు బయట పెడుతూవుంటారనిన్నీ మీకు యెప్పుడూ స్నేహితుడు లేడనిన్నీ అతడు నాతో అన్నాడు. నేను ఏమి కొంటున్నానో, ఏమి అమ్ముకున్నానో నీకెందుకు? దానిని గురించిన సమాచారాలన్నీ తనకు యెప్పటికప్పుడు తెలుస్తూ వుంటాయని చెప్పి కావలిస్తే కొన్ని ప్రశ్నలడుగుతాను జవాబు చెప్పండి. అని నన్నీ ప్రశ్నలడిగాడు:—

ప్రశ్న. మీరు కొన్న ఒక పెద్ద వజ్రంలో తనకు భాగం యివ్వమని రాబర్టు మీకు వ్రాశాడా లేదా?

జవాబు. అబద్ధం.

ప్రశ్న. ఆవజ్రం యూభైవేల డాలర్లకు విక్రయించినందుకు ఒకాయన వచ్చి మిమ్ములను అభినందించాడా లేదా?

జవాబు: అబద్ధం.

ప్రశ్న: ఒక పెద్ద వజ్రాన్ని ఇచ్చివేయవలసిందని అడగడానికి మీదగ్గరికి దక్షిణాపథాన్నుంచి ఇద్దరు ఆసామీలు వస్తే మీరు ఒకడికి 15 రూపాయిలు ఇంకొకడికి 150 రూపాయిలు యిచ్చి పంపారా లేదా?

జవాబు: అంతా అబద్ధం. ఒక్క మనిషే వచ్చాడు. అలాగ వచ్చిన దుర్మార్గుడిని నేను బాగా తిట్టి పంపాను. అంతట ఈసీటను నన్ను మోసగించడానికి ప్రయత్నించినట్లే గవర్నమెంటును కూడా ఇతడు మోసగింపగలడని తోచి గార్డుల కెప్టెనును పిలిపించి సీటనును ఎన్‌సైన్ గదిలో పెట్టి వుంచవలసిన దనిన్నీ కవున్సిలు వారిని తప్ప ఇంకెవ్వరినీ రానివ్వద్దనిన్నీ వుత్తర్వు చేశాను. పిట్టుచేసిన ఫిర్యాదునుగురించి విచారించడానికి కవున్సిలువారు సీటనును పిలిపించారు. వారు ఏమీ అడగకుండానే ఈ కంపెనీవారికి నష్టకరంగా ఈపిట్టు ఒకగొప్ప వజ్రాన్ని కొన్నాడనేనేరం మోపడానికి తాను వచ్చాను. అనిన్నీ ఈవ్యవహారంతప్పనిన్నీ తనకు పూర్తిగా తెలుసుననిన్నీ మళ్లీ వచ్చేనెలలోనే పిట్టుగారు గవర్నరుపదవి మానుకొని కొత్తగవర్నరు వస్తాడు గనుక ఈపిట్టుగారు తనమనుగురించి ఏమన్నా తనతో ఏమి అన్నా తనకు లెక్కలేదనిన్నీ సీటను అన్నాడు. పిట్టునుగురించి ఇంకా కొన్ని నేరాలు చెప్పాడు. అవన్నీ అబద్ధమని పిట్టుగారు అన్నారు. అంతట సీటను రిమాండు చేసి ఖయిదులో వుంచారు, గాని మరుసటివారంలో ఆతనిని మళ్లీ కవున్సిలువారి ఎదుటకు పిలిపించారు. అప్పుడు ఆసభకు పిట్టుగారే అధ్యక్షుడు. ఇంకా అక్కడ ఆరుగురు సభ్యులున్నారు.

ఆసభవారి 'కన్‌సల్టేషను' అనే సభ కార్యక్రమవివరణను గవర్నరే వ్రాసినట్లు కనబడుతుంది. అందులో ఇలాగ వుంది.

2 వ తేదీన గవర్నరుతో అతడు అన్న సంగతులను ఆమర్నాడు గవర్నరు ఎదుట

[6 వ పేజీ చూడుడు]

వాల్మీకికి వ్యాసులవారి జవాబు

(గత సంచిక తరువాయి)

శ్రీ వేలూరి శివరామశాస్త్రి

రామాయణకథ ఇటు దక్షిణసముద్రంలో ఉన్న జావా ఆనాం మొదలయిన దీవులకున్నూ అటు ఉత్తరాన టిబెట్టు గాంధారాలకున్నూ తూర్పున చైనా జపానులకున్నూ పాకింది. అక్కడ కవులు ఈకథను తీసుకుని కావ్యాలు అల్లారు. కాని కథాశరీరం చాలా మారింది. హిందూదేశంలో, అందులో ఆర్యావర్తంలోనే ఉద్భవించిన బౌద్ధవాఙ్మయంలో ఈకథ విపరీతంగా మార్పు చెందిందంటే దూరదేశాలలోమాట వేరే చెప్పనక్కర్లేదు. కాని నాకు తెలిసినంతలో ఈకోతులు మాత్రం మారలేదు. ఇంతేకాక ఇటు ఆనాంలోనూ అటు టిబెట్‌లోనూ రామాయణంలోని వానరులను తమ పూర్వపురుషులనుగా చెప్పుకునేవా రున్నట్లు ఆయాయి గ్రంథాల్లో ఉంది. మనదేశంలో లంబాడీలు తమకు వాలిసుగ్రీవులు కూటస్థులని చెప్పుకుంటారు.

అనార్యులు

నేటివారు 'కిష్కింధాగ్రహారీకులు కోతులంటే నమ్మరు. వీరిమతంలో వీళ్లు అనార్యులు.

నరుడికి పూర్వరూపం వానరు డని లోగడ ఒక ఊహ ఉండేది. Anthropology ఆ ఊహను కొట్టివేసింది. కాబట్టి ఈకోతులను నృత్త్వశాస్త్రజ్ఞులకున్నూ 'ఎప్పుడో నశించిపోయిన జాతి వియుంటుందేమో, కొంచెం చూచిపెట్టండ'ని డార్విన్ పక్షికులకున్నూ నపినులు వదిలిపెటతారు.

అన్నభార్యను తమ్ముడూ, తమ్ముని భార్యను అన్నా, స్వీకరించడమూ, పదిమందీ ఒకవస్తువును వాడుకున్నట్టు పదిమందీ కలిసి ఒక సాధారణభార్యను ఉంచుకోవడులచేత విసుకుపుట్టినినా ముఖ్యంగా అరణ్యకిష్కింధాయుద్ధకాండలు ఈవింతవల్లనే ఇంత మహాకావ్యాన్నీ నిలుపుకుంటూవున్నవి అని వీరి ఉద్దేశం. ఇది నవ్యమతం.

పాఠకులకు

రామాయణంగాని రామేతివృత్తంగాగల ఏప్రాచీనపుస్తకంగానీ చదువుకుపోతూంటే అశనా తోలుబొమ్మలు చూస్తూవుంటే హనుమదాదులు వానరులుగానూ నరులుగానూ అతివరులుగానూ గోచరిస్తారు. తన్మయీభావనానికి వీళ్లు ఐదుగోళ్లుగానితోకగాని అడ్డురారు. రాముడు 'ఓరికోతీ' అని కసిరేదాకా 'వాలి కోతి' అని మనకు తోచదు. అతడు మహావీరుడులాగూ అతి రాముడులాగూ కనిపిస్తాడు. వాల్మీకికికూడా అలా వుండబట్టే-భరతుడు నందిగ్రామంలో రామపాదుకలను అభిషేకించి తత్ప్రతినిధిగా ఉన్నా 'ఇప్పుడు భరతుడు రాజు,నే నతనికి ప్రతినిధిని' అని రామునిచేత అనిపించి రాముని ఔదార్యం వెల్లడిస్తాడు. వాల్మీకి ఇక్కడ రామభరతులసౌభ్రాత్రమున్నూ రాజ్యమ్మీద ఇరువురికీ అలోభమున్నూ మాత్రమే చెప్పి వైసాదృశ్యయూలకంగా వాలిసుగ్రీవుల అసౌభ్రాత్రమున్నూ రాజ్యలోభమున్నూ చెప్పక చెప్పాడు. ఎదిరివాడు మానవుడు కాక జంతువని వాల్మీకిమనసులో పని చేస్తూవుండివుంటే ఈ శిల్పమంతా కోతి ముందు రత్నాలు కుమ్మరించినట్లే ఔతుంది.

ఇంతేకాక వాల్మీకి దండించేవేళ వాలిని కోతిగా చూపిస్తాడు, మాటాడేవేళ మానవుణ్ణిగా చూపిస్తాడు. వాలి పలుకు

'ప్రకృతము, ధర్మార్థసహితము, హితము, పరుషము'గా ఉన్నదని (౧౮-౧౬) వాల్మీకి అంటాడు. ఇది కోతిపలుకో మనిషి పలుకో పలుకవలసినపని లేదు. వ్యాఖ్యాతలిక్కడ ప్రకృతాభాసము హితాభాసము అర్థాభాసము అని అర్థం చెప్పారు. అవగా వాలిపలుకు పైకి వినయంగాను లోపల దుష్టంగానూ, పైకి హితవుగానూ లోపల అహితంగానూ, పైకి అర్థయుక్తంగానూ తరచిచూస్తే Deplomatic గానూ ఉంటుంది.

'వాలిపలుకులు తిట్టులదేభీలూ కొందలు రామస్తుతిగా వ్యాఖ్యానించారు. అని కవి నిబద్ధుడైన వాలిపలుకులు. వాలికి స్తుతిచేయడం ఉద్దేశం కాదు. 'పొరపడి నే నేమైనా అప్రియం పలికితే అంగులో తప్పు పట్టకు' అని వాలి అంటాడు. అతనికి ఉద్దీప్తం కాని దాన్ని అక్షరార్థంగా వర్ణించడంకన్న 'భగవత్స్తుతి' ఒకటి కాస్తగా చేసుకుని సంతోషించరాదూ? ఇక్కడ లేనిపోని ప్రయాస యెందుకూ?' అని తిలకవ్యాఖ్యాత అంటాడు. ఇవన్నీ ఒప్పుకున్నా ఒప్పుకోకున్నా సహృదయులకు వాలి మనిషే.

[6 - పేజీ చూడుడు]

ఇన్‌ఫ్లేషన్ అంటే ఏమి?

పి. చెంచల్‌రావు, యం. ఎ.

ఇన్‌ఫ్లేషన్ - ఈ పదానికి అర్థం ఏమిటి? వాయువుద్వారా ఎక్కువచేయడం అని సాధారణంగా అర్థం చెబుతూవుంటారు. ఆర్థిక నిపుణుల యభిప్రాయములన్నిటియందూ ఈ యర్థ మిమిడియున్నప్పటికిని, ఈ పదముయొక్క సాంకేతిక నిర్వచనమునుగురించి ఏకాభిప్రాయము లేదు.

నిపుణుల యభిప్రాయములు

ధరల ప్రమాణమునందు పెరుగుదల, వస్తువులను కలిగియున్న యతడు, ముందు వస్తువులు విరివిగ లభింపవని యూహించి, ప్రస్తుతము హెచ్చుధరలకు తక్కువ విక్రయింపకుండుటవలన ఇది సంభవింపవచ్చును. ఇది కేవలము ఆర్థికేతరకారణము. ముమ్మందు డబ్బువిలువ తగ్గిపోవునను భయమువలననూ, ఆస్తిని ధనరూపమునం దుంచుకొనుటకంటె వస్తురూపమునం దుంచుకొనుట క్షేమకర మని డబ్బుగలవారు తలంచి, హెచ్చుధరలకైనను వస్తువుల నేకరించుటకు ప్రయత్నించుటవలనగూడ ధరల పెరుగుదల జరుగవచ్చును. వీరిట్లు చేయుటకు ముమ్మందు ధరలు ఇంకనూ పెరుగునను భయముకూడ ఒక కారణము. లేదా యుద్ధకాలమునందు ప్రజాబాహుళ్యము వినియోగశక్తిని తగ్గించవలయునను ఉద్దేశ్యముతో బాంకింగ్‌పద్ధతి నుపయోగించుకొని ధరలపెరుగుదలకు దోహదమిచ్చును. యుద్ధకాలమునందు అధికముగ వస్తువుల కొనునది ప్రభుత్వము మగుటజేసి యితరపోటీని తగ్గించుటకు ప్రభుత్వము ప్రయత్నించును. యుద్ధకార్యముల కవసరమగు ధనమును ప్రభుత్వము పన్నులద్వారా, ఋణములద్వారా ప్రజల జేబులనుండి సంగ్రహించిన ధనము తిరిగి ప్రభుత్వము యుద్ధనిర్వహణమున కవసరమగు పదార్థములను కొనుటద్వారా ప్రజల హస్తములందుంచుచున్నది. ప్రభుత్వము ధరలను పెరుగనిచ్చుటద్వారా ప్రజలు ఖర్చుచేయు మొత్తమునకు తక్కువపదార్థములు లభ్యమగునట్లు చేయును. ధరలుపెరగటానికి పూర్వం ఒకవస్తువును కొనడానికి వినియోగించవలసినదానికంటే ఎక్కువ ఇప్పుడు చెల్లించవలసివస్తుంది. ప్రభుత్వానికి సప్లయిలను సంపాదించడానికి, ప్రజల కొనుగోలుశక్తిని తగ్గించడం ఒకపద్ధతిగా నుద్రింపబడింది. నిరుద్యోగం లేక బాగా పారిశ్రామికవృద్ధిని పొందిన దేశాల్లో, యుద్ధసమయాల్లో ఈపద్ధతి ప్రశంసింపబడుతూవుంది. జర్మనీలో డాక్టర్ హాట్ కరెన్సీని ఎక్కువ చేసికూడా ధరల ప్రమాణం మార్పుచెందకుండా ఏర్పాటుచేయకలిగినాడు. ధనంతో సమానంగా వస్తువుల సప్లయికూడా ఎక్కువ అయితే ఇలా చేయడం సాధ్యమౌతుంది. వెనుక ఇన్‌ఫ్లేషనరీవిధానంవల్ల వచ్చే కష్టనష్టాలన్నింటినీ జర్మనీ అనుభవించింది. ఒక్క అమెరికన్ డాలరును కొనడానికి 4.2 బిలియను జర్మన్ మార్కులు కావల్సివచ్చినవి. జాతీయావసరాలకు అవసరమైన ధనాన్ని సేకరించడానికి, ఈ ఇన్‌ఫ్లేషన్ విధానాన్ని ఎలాంటి రాజకీయ ప్రతిఘటనా వుండదు. రూర్ ఆక్రమణను ఆటంకపరచుటకే జర్మన్ ప్రభుత్వం ఈ ఇన్‌ఫ్లేషనరీ విధానాన్ని అనుసరించింది. రీచ్ బాంక్ మాత్రం 180 బిలియను మార్కుల నోట్లను జారీ చేసింది. ప్రభుత్వ రైల్వేలు 114 బిలియనుల మార్కులను జారీ చేసినయి. స్థానికప్రభుత్వాలు 400-500 బిలియనుల మార్కులను జారీచేసినాయి. రీచ్ బాంక్కీ నోట్లకవసరమైన కాగితాన్ని తయారు చేయడానికి 300 కాగితాల మిల్లులు విరామం లేకుండా పనిచేసినాయి. ప్రభుత్వ ముద్రణాయంత్రాలు చాలవనందున ఇతరంగా 1783 ప్రెస్‌లు కేవలం నోట్లను అచ్చువేయడానికే ప్రత్యేకించబడినవి.

పరిమితి లేకుండా నోట్లను విడుదల చేయడంవల్ల జర్మనీ ఆర్థికజీవనం ఎలా తారుమారైందో మనం చూచాం. వాల్‌స్ట్రీట్ పతనం మనకు గుణపాఠంగా తీసుకోవచ్చును. మనీ మార్కెట్‌ద్వారా జరిగిన ఇన్‌ఫ్లేషనే ఈ పతనానికి కారణం అని మనం తెలుసుకోవచ్చును. బాంకులు పరపతిని, కావాలని, ఎక్కువ చేయడంవల్ల డిస్కౌంటురేటులో గలిగిన తగ్గుదలా, ధరల పెరుగుదలా-ఈ రెంటివల్లా వ్యాపారంలో లాభాలు ఎక్కువైనాయి. పర్యవసానంగా ఉత్పత్తి కార్యక్రమాలూ ఎక్కువైనాయి. డబ్బు చెలామణి ఎక్కువ కావడంతో వస్తువుల డిమాండూ హెచ్చినది. లాభాలు కనిపించుతూ వున్నందువల్ల బ్యాంకులనుండి, వస్తువులను కొనేందుకు, అప్పులు పుచ్చుకోవడంకూడా ఎక్కువైంది. తగ్గరిజర్వుఫండూ, డబ్బూలేనందున బ్యాంకులు అప్పులివ్వడం తగ్గించాయి. కాకపోయినా ఇన్‌ఫ్లేషన్ చిరకాలము వుండడానికి వీలులేదు. నిర్ణయమైన ఆదాయం వచ్చేవారి జీవితం దుర్భర మౌతూవస్తుంది ఈ ఇన్‌ఫ్లేషన్‌వల్ల. అంచేత వివిధ ఆర్థికవర్గాల మధ్య సంఘర్షణ అనివార్య మౌతుంది. ఆ సంఘర్షణ తప్పకుండా పరిస్థితులను తారుమారు చేస్తుంది.

ప్రాథమికావసరాలకు కావలసిన వస్తువుల ధరలు నేడు దేశంలో చాలా విపరీతముగా వున్నవి. ఈ ధరల పెరుగుదలకు నోట్ల చెలామణీ ఎక్కువ కావడం ఎంతవరకు కారణం? వస్తువులకొరవ ఎంతవరకు కారణం? దిగుమతులు తగ్గడం, ఒకచోటి

[6 వ పేజీ చూడుడు]

7-10-43 నుంచి ఆంధ్రదేశమంతటను, అఖండవిజయయాత్ర సాగించుచున్నది

ప్రతి భావారి

గరుడగర్వభంగం

కేంద్రములు

★

బెజవాడ	- దుర్గా కళామందిరము
రాజమండ్రి	- రామా టాకీస్
కాకినాడ	- క్రౌన్ టాకీస్
తెనాలి	- సత్యనారాయణ టాకీస్
వెజాగ	- పూర్ణా టాకీస్
గుంటూరు	- సరస్వతి టాకీస్

★ ★

నేడేచూచి ఆనందించండి

★ ★ ★

FOR ANDHRA & CEDED: POORNA PICTURES, BEZWADA.

HYDERABAD: DECCAN FILM DISTRIBUTORS, HYDERABAD (Dn.)

MYSORE: RAJAKAMAL PICTURES, BANGALORE CITY.

MADRAS CITY: BHARATHI FILMS, MADRAS.

జండు
బాలామృతం
బలహీనమైన బిడ్డలకు
పుష్టియును, బలమును ఆరోగ్యమును నిచ్చును.
ZANDU BALAMRIT
BEST TONIC for Rickety Children
ధర బుడ్డి 1 కి రు 0-13-0
క్యాటలాగు కావలసినవారు ఈక్రిందివారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.
మదరాసు రాజధాని ఏజంట్లు:—
దామోదర్ అండు కంపెనీ,
113 వైనప్పనాయకన్ వీధి, మదరాసు.
జండు స్వచ్ఛమైన మందులను ఆంధ్ర దేశములో జండు ఏజెంట్లవద్దనే కొనవలయును. ఇతర చోట్లలో కొనరాదు.

దగ్గు, పడిసెము, గొంతునొప్పి మున్నగు బాధలను నిర్మూలించి రొమ్మును, ఊపిరితిత్తులను కాపాడుటకు కామా ఆయిల్ దివ్యౌషధము
లక్ష బ్రాండు
(రిజిస్టరు)
కామా ఆయిల్
అన్ని నొప్పులను శీఘ్రముగ పోగొట్టును
అమరచంద్ శోభాచంద్, P. T. Madras

వామన్ గోపాల్ గారి
అయోడెజ్డు
సరసపరిల్లా
రక్తమునుపరిశుభ్రపరచు దివ్యౌషధము
Dr. Gowtamarao Kesheo & Son.
Thakurdwar BOMBAY 2.

పటుత్వము, ధాతుపుష్టి శక్తి నొసంగుటలో 63 సం॥నుండి జగద్విఖ్యాతి గాంచిన ఆతంకనిగ్రహమాత్రలు వాడుడు. 32 మాత్రల డబ్బీ ఖరీదు రు. 1/-
ఆతంకనిగ్రహ ఫార్మసీ,
26, బ్రాడ్వే, మద్రాసు.
ఏజంట్లు:— శ్రీనివాస మెడికల్ స్టోర్సు, సార్కుకోడ్డు, బెజవాడ
తాతా జాలయ్య సెట్టి, జపరలీ మర్చెంటు, ఒంగోలు.

నరములపటుత్వమునకు మహాతాకం పెనీవారి
భాస్కర తైలము
(పైపూతకు)
శరీరములో ఏభాగమునందున్న కొప్పులనైనను నిర్మూలించు దివ్యౌషధము. ధాతుపుష్టికి దీనిని పైపూతకనువాడి, మర్దనచేసిన క్షీణించిన నరములకు పటుత్వము కేకూర్చును.
K. S. MEHTA & CO.,
Chemists & Druggists,
234, China Bazar, MADRAS.

ప్రకటన
మా దేశంలో ఔషధములు-సమస్త శాస్త్రీయ ఔషధములు, నరక పంపిత పదయిలు (గ్రంథములు) మావద్దను - మా ఏజంట్లు అందరివద్దను కూడా దొరుకును. క్యాటలాగు ఉచితము. అడ్రసు:—
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి బ్రాన్చి అండ్ సన్సు,
రాజమండ్రి (M. S. M. Ry.)
తూర్పు గోదావరిజిల్లా.

ఆంధ్ర ఆయుర్వేద ఫార్మసీ లిమిటెడ్
ఆనంద్ లక్ష్మీపతి, బి.ఎ.,ఎం.ఆర్.ఎ.ఎస్.
వేదధర్మశాస్త్రాలనే స్థాపించబడినది
శాస్త్రీయమైన ఔషధములకు పుట్టినిల్లు.
మా న్యూవనప్రాశ, సిద్ధమకరధ్వజము, పసంతకుసుమాకరములను వాడి చూడుడు. మలబద్ధమునకు, మా ధాన్యకాది లేహ్యం చాలా మంచిది.
మేనేజరు,
48, పారిస్ రోడ్, పాంటోరోడ్, మద్రాసు.
ప్రస్తుతము
సర్కుకు మైదానం-నవర్నరు పేట, బెజవాడ.

వేదాల్లో దేవతలు

(2వ పేజీ తరువాయి)

వసుగంధర్వుని సమీపించినవి. ఇంద్రుడు వాటి గమనమును నుత్తించి, మట్లూ సూర్యుని పరిధిని చూచినాడు (10.139 4). "సత్యా సత్యములను మాకు తెలియజేయుటకు దివ్య గంధర్వుడును విశ్వావసు గీతమును మాకై గానముజేయుగాక; మా బుద్ధులను ప్రేరేపింపజేయుచు, మా గీతములకు సహాయము చేయుగాక" అనిస్తుతించినాడు (10.139.5). ఇది సూర్యదేవతాపరము. నదీమార్గములో నీ గంధర్వుడు ఇంద్రుని గాంచి, అశ్వగ్రజములయొక్క ద్వారమును తెరచినాడు. ఇవి అమృతముతో ప్రవహించుచున్నవని ఆ గంధర్వుడే చెప్పినాడు (10.139.6). ఈసూక్తము సవితృదేవతాపరము. అగ్ని శ్రేష్ఠమైన గంధర్వుడని తై. సం. (1.5.10.2) అగ్ని సూర్యులతోకూడా ఏకం చేయబడినారు తై. సం. లో. (3.4.7.1 మొ).

గంధర్వ అని ఒకస్త్రీ (10.11.2 కలదు. దక్షిని పుత్రికయైన సురభికూడ కై, అశ్వజాతికి తల్లి. నదీతీరాలలో తిరుగుతూ, మాంత్రికాంగనలాగా ఉన్నట్లిక్కడకలదు-

"రపద్గంధర్వీ రప్యాచ యోషణా
నదస్యనాదే పరిపాతు మే మనః
ఇష్టస్యమధ్యే అదితిర్నిధాతు నో
భ్రాతా నో జ్యేష్ఠః ప్రథమోవిమోచతి"
(10.11.2).

గంధర్వియన్నది నదీమధ్యమున ధ్వనులు చేసేఅప్యాయోమ(ఉదకరాక్షస) నాహృదయమును రక్షించుగాక! మాకోరికలను అదితి కొనసాగించుగాక! నాయకుడుగా మా జ్యేష్ఠభ్రాతయను వరుణుడు దీనిని చెప్పుగాక! వరుణుని అధికారముతో అగ్నిచే స్థాపింపబడినయాగముయొక్క ఉత్పత్తి ఈసూక్తములో వివరింపబడినది.

సముద్రోదకాలలో నివసించే అప్సరసలనే సోమముతో కలియనీటితోనేకముగా నెంచినారు (9.78.3), 10.22.14 లోని "విశ్వావసో" అనేశబ్దానికి ఉర్వశీపురూరవులపుత్రుడైన విశ్వావసువనేంజని సాయణులన్నారు. కాని "సజీవుడైన ప్రతివానికి" అని అంటే బాగుంటుందేమో! సుజుర్ణి, శ్రేణి, సుమ్నేని, చరణ్యు, గ్రంథినీ, ప్రాదేవక్షుస్సనేవీరురుఅప్సరసలనుఉర్వశి నెలకొల్తెలుగా 10.95.6లో పేర్కొన్నారు అరుణగోవులతో వీరిని పోల్చినారు. అంటే ఉషస్సుయొక్క అరుణకిరణా లేమో నని పించుతున్నది. వీరిదగ్గర తన అవస్థను మరచిపోయిఓదార్పునొందవలెనని పురూరవసుడు పోయినప్పుడు చాలాస్థిర సభినయించి,భయపడిన పాములవలెను, రథాశ్వాలవలెను పారిపోయినారట (10.95.8). ఈ అమర్త్య స్త్రీలను ప్రేమించి మర్త్యుడు దరిదేరినప్పుడు పాంపలలాగా తమ దేహసౌందర్యమును చూచి, ఆటలోని అశ్వాలలాగా కరచిపోతారు కనక వారి చాపల్యమునుగూర్చి చింతించవద్దని ఉర్వశిఓదార్చింది(10.35.8). కాని ఉర్వశి ఎప్పుడూ అవిశ్రమముగా చేయకపోవటమే గాక, పడేమెరపులాగా ప్రకాశించుచు ఉదకాలనుంచి కామ్యములను తీసి గానివచ్చినదట (10.95.10). కాని ఇప్పుడు ప్రథమ ఉషస్సులాగా పరుగెత్తిపోయి, వాయువువలె పట్టుకొనరాని దైనది. వెనుకటిరోజులలో శ్వశ్రువుల కుపచారములు చేసి దివానక్తము భర్తకాగిలిని అంగీకరించినది. సరిగా ఆమె స్వీకరించకపోయినప్పటికీ రోజుకు మూడుపర్యాయములు కౌగలించుకొనేవాడు (10.95.2,4,5). ఇది సూర్యుని మూడుగమనాలు తప్ప వేరే ఏమీ కాదని నిశ్చయించుటకు వీలున్నది. ఇక ఉర్వశి కాదని నిశ్చయించుకొని నృకొలకు ఆహుతిగా పోయెదనని పురూరవసుడు బెదరించగా, "మరణించవద్దు, మాయము గావద్దు," అని చెప్పుతూ "స్త్రీలతోటి శాశ్వతస్నేహము లేదుగదా! వారి హృదయములు ఆడతోడేళ్ల హృదయాలవంటి"వని చెప్పినది (10.95.14,15).

వేనుడు 10.123 దేవత. ప్రేమాస్పదుడైన సూర్యుడితడు. మనోహరంగా పరుగులువ్వులు నిద్దుకూ, యోషిత్తును అప్సరసపర మేధ్యోయుమందు తనప్రియునికి (జారునికి) ఆహార మిచ్చుచున్న దన్నారు (10.123.6). ముసలితనము తెచ్చునది గనక జారశబ్దము ప్రియునకు, ప్రేయసికి వ్యవహరించినట్లే ఉషస్సుకు కూడా చాలస్థాన్లు వాడినారు.

అప్సరసలలో నతియుత్కృష్టమైనది ఉర్వశి. 4-2-18 లో "యాన్తా నాంచి గుర్వశీ రక్షక్" అని బహువచనముతో కలగు. ఉషస్సుకూడా బహువచనముతో చాలస్థాన్లు కనబడుచున్నది. ఉర్వశి తన నమస్సుతో 10-95-2లో పోల్చుకొని, 10-95-4 లో తాచే ఉషస్సుగా వ్యవహరించినది. వసిష్ఠు డీమె పుత్రుడు. ఇతడు జన్మించినంతనే పద్మంనొద కనబడ్డాడు. శతపథంలో బ్రహ్మ ప్రజాపతి ఇతడే నన్నారు. వసు శబ్దానికి అగ్నికి సంబంధం ఉన్నది. వసిష్ఠునిలాగానే అగ్ని పైశ్వానరుడు పద్మంనుంచి ముగింపబడినాడు (6-16-13). విష్ణువునాభి లోనుంచి వచ్చిన పద్మములో బ్రహ్మ జన్మించినగాథ పరిశీలించుడు.

యమునిచే నల్లబడిన హారమును ధరించు అప్సరసలు వసిష్ఠుని జన్మింపజేసినారు.

ఇదేలాగానే పుట్టిన అగస్త్యు డితనిని మునులుదగ్గరకు తెచ్చినారు. ఉర్వశి యందు మిత్రావరుణులకు గల ప్రేమచేత కలిగినాడు. తత్త్వాలోచనపరుడు, ఉభయమును తెలిసికొనినవాడు, సహస్రదానుడు. సదానుడునైన ఇతడు యమునిచే నల్లబడి హారము ధరించుటలనినాడై అప్సరసలందు జన్మించినాడు. మిత్రావరుణులచే కుంభమందు రేతస్సుంచబడినతర్వాత అగస్త్యుడు జన్మించినట్లే, వసిష్ఠుడుకూడా నన్నారు (7-33 9-13). వసిష్ఠునికి అగ్నిసూర్యులకుచాలసామ్యమున్నది. వివస్వచ్ఛబ్దముకూడా తత్తుల్యమే. కావున మొత్తమువాడ అప్సరసలందు ఉషస్సులనియెంచుటకుచాలఆధారమున్నది అలాగే వివస్వాన్, వసిష్ఠ, పురూరవసాదిశబ్దాలకు సూర్యపరమైన అర్థము కలగు. మాతాపుత్ర, భార్యాభర్తల సంబంధము ఉషస్సుకు సూర్యునికి కవితాజన్యమైనది. గంధర్వు డనినా సూర్యుడేనేమో అనిస్ఫురించకమానదు. గంధర్వశబ్ద మున్న ఋక్కు పరిశీలనార్హము.

పీకి జీవితములో ప్రధాన విషయము శృంగారము. ఆరసపోషణ వీరిలవన సమగ్రమగుచున్నది. అప్యాయోమకు జన్మించిన ఆయమహూడా ఉషస్సేనని చెప్పుటకు చాలాఆధార మున్నది. నాట్యము దాతేరినవా రాకొలపు స్త్రీలుపురుషులు ఉషస్సు మహానర్తకి. నర్తనానికి అధిష్ఠాదేవత. ఆమెను చూచే వీరు నాట్యమును ప్రారంభించినారు. వేశ్యలా కాలములో కూడ కలగు. తత్సంబంధమైన లాలిత్యములు అప్సరసలచే నాదర్శరంతములుగ చూపబడినవి.

గంధర్వుడు ఉదకవాసి. త్రితుడు కూపములో బడుట సూర్య విషయకమైన గాథ. యమిని తండ్రి ఉదకాలలోని గంధర్వుడు-వివస్వంతుడు. అప్యాయోమకు ఇతనికి జరిగిన వివాహము ఆదర్శరంతమైన దరుచేత నిరవిని వివాహ సందర్భము ప్రస్తుతించుట సహజమే. అవివాహితుడు అగ్ని, సోమ, గంధర్వులకు చెందినది (10.85.40,41) వివాహానంతరం కొద్దిరోజులదాకా గంధర్వవిశ్వావసుపుకు వరు డంటే పడదు (10.85.22). వీరు దేవగాయకులుగా తర్వాతతర్వాత మారినారు. వాయుకేశులైన గంధర్వులు సుందరులని ఋగ్వేదము, శతపథము. అథర్వవేదంలో వీరికి ఆసహ్యకృతి ఆపాదనమైనది. పౌరభోగ్యక్షేత్రమైన వస్త్రాలను ధరిస్తారు. వాయు దేవత, ఇంద్రధనుస్సు, చంద్రసంబంధి సోమము, ఉదయించు సూర్యుడు, మేఘసంబంధి అని ఏమేమో గంధర్వునిసూర్చి విద్వాంసు లక్షిప్రాయపడినారు, కాని శ్రీ కుమారస్వామి రచించిన అభిప్రాయ మే చాలవరకు గ్రాహ్య మని యెంచవచ్చును.

అప్సరశశబ్దానికి ఉదకాలలో చరించేవారు, ఉదకాలలోనిరసము, నిషేధింపబడిన ఆహారము అని అర్థమును యాస్కాచార్యులిచ్చినారు. ప్రశ్నినిరుక్తే సముంజసము. ఉదకాంతర్వర్తులై, క్రమక్రమముగా పైకి వచ్చి నాట్యముచేయుచు, వాయువేగముతో, విద్యుత్తులాగా మెరసిపోతారు.

చైనా విద్యార్థులు

(2-వ పేజీ తరువాయి)

ఇంతటితో కష్టాలు ముగియలేదు. ఈ ఒబ్జర్వేటరీ విద్యార్థులకు యుద్ధకారణంగా సుందరభవనాలకు బదులు, పూరిగుడిసెలు, దేవాలయాలేవిద్యాలయాలుగా మారినాయి. ఒబ్జర్వేటరీ విద్యాలయాని కున్న సామగ్రి కొని, భవనాలు గాని, మరి ఏ ఇతరవిద్యా సంస్థకు లేవు. సుమారు 10 లక్షల విలువగల భవనాలు 60 ఎకరాల విశాలపు భూమి ఉన్నాయి.

యంగ్ షెంగ్‌లో నారి పాఠశాల ఒక దేవాలయంలో ఏర్పాటు చేయబడింది. షెన్సీలో ఒక పాఠశాలకు గుడిశెలలో తరగతులు ఏర్పాటుచేయబడ్డాయి. షెన్సీనగరంలోని దేవాలయాలన్నిటినీ విద్యార్థులాక్రమించారు. షెంగుటూనగరానికి 30 మైళ్లదూరంలో విద్యాలయాన్ని నెలకొల్పినప్పుడు 300 ఇండ్లలో విద్యార్థులు బస చేశారు.

విద్యాలయాలు నాశనం కావడంతో కేలకువేల విద్యార్థులు ఉపాధ్యాయులు గోరిల్లాదళాల్లో చేరారు. విద్యాభ్యాసం అసంభవమయింది. పీపింగులోని విద్యార్థుల నీసమస్య ఎదుర్కొన్నపుడు అసంఖ్యాకులుగా విద్యార్థులు గోరిల్లాదళాలలో చేరారు. కొన్ని గోరిల్లాదళాలకు పీపింగ్‌లోని ప్రొఫెసర్లే నాయకత్వం వహించారు. విద్యార్థులు ప్రచారకదళాలుగాను, వైద్యదళాలుగాను పనిచేశారు. ప్రచారకదళాలుగా సంచారం చేస్తూ ప్రజలలో దేశభక్తిని రేకెత్తించేవారు. నాటకాల ద్వారా, జాతీయగీతాలద్వారా ప్రజలలో ప్రచారం గావించారు. గాయపడినసైనికులను చికిత్స చేసేవారు. విద్యాలయాలలో నుండి ఉత్సాహోద్రేకాలతో సైన్యములో చేరిన విద్యార్థుల వీరగాథలు లెక్కకు మిక్కుటము. కాంటన్ వైద్యుల సహాయంతో విద్యార్థులు వైద్యదళాలుగా తయారయ్యారు. క్వింగ్ సీవిద్యార్థులు తమ పేరుతో ఒక సైన్యాన్నే తయారుచేశారు. 1938 నాటికి తరిఫీదుపొందిన విద్యార్థుల సంఖ్య 8700. 300 మంది విద్యార్థినులుకూడా సైనికదుస్తులతో యుద్ధసన్నద్ధులయ్యారు. మొదట పడిరానిపాట్లు పడ్డారు. అనతికాలంలో సామాన్యసైనికులకంటే ధైర్యసాహసాలతో పోరాడారు.

వజ్రాల పిట్టు

(3 వ పేజీ తరువాయి)

కవున్సిలు ఎదటను అతను అన్నమాటలన్నీ అతనికి చదివి వినిపించి ఆసేరాలు రుజువు చెయ్యవలసిందని అడిగితే తాను గవర్నరుతోనూ కవున్సిలుతోనూ ఏమీ అనలేదని అబద్ధం ఆడాడు! ఇంకెవ్వరైనా ఇలాగ ప్రవర్తిస్తే మాకు ఆశ్చర్యంగా వుండేదిగాని ఇతన్ని బాగా ఎరిగివున్నందువల్ల ఇతడు ఎంత దుర్మార్గానికైనా తగినవాడని మాకు గ్రుర్తుమైంది. ఈ ఖయిదీచేసిన ఇంకా కొన్ని నేరాలను నిరూపిస్తూ గవర్నరు రెండువుత్తరాలను చూపించాడు. ఇంకా ఏమైనా చెప్పకుంటాడా అని అతణ్ణి మేము అడిగాము. చెప్పకునేది ఏమీ లేదని అతడన్నాడు. అతకు వెనుకా తనపైనమోపిన నేరాలేమీ తాను చెయ్యలేదన్నాడు. ఇతడు చెయ్యని దుర్మార్గంలేదు. ఈపట్నానికి చాలాకాలం నుంచి ఇతడొక మహామ్మారిలాగ వున్నాడు. ఇతనివల్ల చాలామందికి అన్యాయంకలిగింది. శాంతికి భంగం కలిగింది. అంతటితో తృప్తి చెందక గవర్నరుకూ ఈబస్తీవ్యాపారానికీ కూడా నష్టంకలిగించడానికి ప్రయత్నిస్తున్నాడు" అని వ్రాసి అతనిని ఖైదులోనే వుంచి ఇంగ్లాండుకు పోయే మొదటి ఓడలో పంపివేయడానికి ఏకగ్రీవంగా తీర్మానించారు. కొద్దిరోజులలోనే పిట్టుగారిని వుద్యోగం వదిలి సీమకు రమ్మనే వుత్తర్వులతో ఫీనిక్ కోటు అనే ఓడవచ్చింది. ఆఓడలోనే సీటమనుకూడా నిర్బంధంలో వుంచి సీమకు పంపివేయడానికి కవున్సిలువారు నిశ్చయించారు. సీటను తనంతటతాను యింగ్లాండుకు రానన్నాడు అంతటి కొందరు సైనికులతో బలవంతంగా ఒకపడవమీద ఎక్కించి ఓడ దగ్గరికి పంపించారు. సీటను ఓడనెక్కనని నిరాకరించాడు. ఓడలోకి ఎక్కించడానికి సహాయం చెయ్యవలసిం దని ఓడకెప్టెనును కోరగా ఓడనెక్కడానికి యిష్టపడనివాళ్లను తాను బలవంతం చేసి ఎక్కించకూ నని నిరాకరించాడు. సముద్రంమీద వున్న ఓడలో కెప్టెనే సర్వాధికారిగనక చేసేది లేక సీటను ఎక్కిన పడవ మళ్లీ వెనక్కు వచ్చింది. ఈరాజధానిలోనుంచి బయటికి పోవడానికి నీటి తగిన ఏర్పాట్లు చేసుకోమని కవున్సిలువారు సీటనుకు సెలవిచ్చారు!

పిట్టుగారి అంత్యదశ

పిట్టుగారు ఇంగ్లాండుకు వచ్చిన తరవాత మొదటిజార్జిరాజుగారిని ఆయనకొమారుణ్ణీ దర్శించి వారికి తన వజ్రం చూపించారు. వాళ్లు ఆనందించారు గాని కొనడానికి సొమ్ము లేదన్నారు. పిట్టుగారు మళ్లీ పార్లమెంటుసభ్యుడైనాడు. అమెరికా సద్గరవున్న జెఫర్సాకు గవర్నరుగా వెడతావా అని ప్రభుత్వంవారు ఆయన్ని అడిగారు. ఆయన ఆవుద్యోగం నా కక్కరలేదన్నాడు. ఆయన అనేకజమీందారీలను చాలా జిల్లాలలో కొని వాటిని అభివృద్ధి చేశాడు. గొప్పగొప్పప్రభువులతో సంబంధాలు చేశాడు. తన గొప్పవజ్రం అమ్ముడు కాకపోయినాపరవాలేదు గానిఅమ్ముడుపోలేదనే అనే దుర్ధ అతన్ని బాధిస్తూనేవుంది. ఎంతడబ్బు వున్నా అతని ఆశకు మితిలేదు. బతుకుమీదకూడా విసుగుపుట్టింది. అరవైఏండ్లుగేర్లు వచ్చాయి గాని తాసెంతో కష్టపడి సంపాదించి ఎంతో ఆర్భాటపడుతూ వున్న వజ్రం అమ్ముడుపోలేదు. ఇలా వుండగా 1717 వ సంవత్సరంలో ఫ్రెంచి రాజ్యాన్ని రీజెంటు అనే బిరుదుతో పరిపాలించే ఆర్లియన్సుప్రభువు ఆవజ్రాన్ని 2000000 లివర్సు (125000 నవరసులు) అనగా రమారమి 1875000 రూపాయిలకు కొన్నాడు. ఆమొత్తంమీద నూటికి అయిదుచొప్పున తనకు కమీషను రావాలని ఈ వ్యవహారంలో చాలాకాలంనుంచి పిట్టుగారి ప్రతినిధులుగా పనిచేసిన సర్ స్టీఫెన్ కేవాన్స్ గారు కోరారు. ఆకమీషను యివ్వనందువల్లపిట్టుగారిమీదవ్యాజ్యంచాళాలైంది.

పిట్టుగారు తన 73 వ ఏట 1726 వ సం॥ ఏప్రిలు 28 వ తేదిన మరణించాడు. తరవాత పదోనెలలో. ఆయన భార్యకూడా 13 వ నెలలో పెద్దకొమారుడూ మూడు సంవత్సరాలలో రెండవకొమారుడు మరణించాడు. పెద్దకొమారుడికొడుకే ప్రధానమంత్రి అయిన విలియం పిట్టు. పిట్టుగారి మూడవకొడుకూ, ఆయనకొమార్తెలు, మనమలను ఎత్తిఆయన ఐశ్వర్యం అనుభవించారుజూ

పిట్టవజ్రం అసలుకథ

సర్ ఎడ్విన్ స్ట్రీబర్ అనే అతను "ప్రపంచంలోని గొప్పవజ్రాలు" అనే గ్రంథంలో పిట్టవజ్రం యొక్క చరిత్రనుగురించి ఈకింది సంగతులను వ్రాసి ఇది యథార్థమనదానికి కేమీ సందేహంలేదని అన్నాడు 1701 వ సంవత్సరంలో కృష్ణా జిల్లాలో పరిటాల గనులలో పనిచేసే ఒక బానిసకు ఈ వజ్రం దొరికింది. ఈవజ్రాన్ని గనులలోనుంచి బయటికి తీసుకు వెళ్లడాని కోసం వాడు తన పిక్కలో ఒక పెద్దగాయం చేసుకుని ఆగాయంలోనే దాచి తీసుకుని వెళ్లాడని ఒక కథ తిన్నీ ఆ గాయం కట్టులో దాచాడని ఒక వదంతిన్నీ వున్నది. ఈవజ్రం కోసి సానపట్టకపూర్వం 410 కారట్టుల బరువు వుండేది. అందువల్ల ఇంత పెద్దరాయిని గాయంలో దాచినాడనడంకంటె కట్టు గుడ్డలలో దాచినాడనడమే సమంజసముగా వుంటుంది. అమూల్యమైన ఆవజ్రంతో ఆబానిస పరారి అయి సముద్రతీరం చేరుకున్నాడు. అతని దురదృష్టవశం చేతను వాడికొక ఇంగ్లీషు ఓడకెప్టెన్ కనపడగా వాడు తన రహస్యం వాడికి చెప్పి తనసేవైనా దేశానికి తీసుకొనిపోయి వదిలిపెట్టవలసినదనిన్నీ తాను స్వేచ్ఛగా బ్రతుకుతాననిన్నీ అందుకు ప్రతిఫలంగా ఆవజ్రాన్ని అతనికియిచ్చి వేస్తాననిన్నీ ఆ కెప్టెనును బ్రతిమాలుకున్నాడుట. అంత వెలగల గొప్ప వజ్రాన్ని యిచ్చినందుకు తనకేదైనా కాస్త డబ్బుకూడా యివ్వవలసిందని ఈ బానిసవాడు ఆ యింగ్లీషువాడిని కోరి వుంటాడనడానికి సందేహంలేదు. ఆకెప్టెను మొదట సరేనని అన్ని మరతులకూ ఒప్పుకొని బానిసను తన ఓడమీది కెక్కించుకున్నాడు. వజ్రాన్ని చేజిక్కించుకొన్న తరవాత వాడికి దురుద్దేశ్యం కలిగి ఈ బానిసను సముద్రంలోకి తోసివేసి యిలాటి నిక్కూ లేకుండా ఆ వజ్రం తనకు దక్కిందని సంతోషించాడు. తరవాత ఈ కెప్టెను చెన్నపట్నంలోనో సెంట్ జార్జి కోట గవర్నరైన తామస్ పిట్టుకి ఈ వజ్రాన్ని వెయ్యి నవరసులకు విక్రయించి ఆసొమ్మును తన చిత్తానికివచ్చినట్లల్లా ఖర్చు పెట్టేశాడు. తా నాబానిసను ద్రోహంచేసి వాడిని చంపిన పాపం వాడిమనస్సును బాధిస్తూనేవుంది. ఆబానిసవాడు దయ్యమై తన్ను వెంబడిస్తూ వున్నట్టుగా భావిస్తూ దానిని మరచిపోవడానికి తెగతాగి చివరకు మతిచెడి ఉరిపెట్టుకొని చచ్చిపోయాడుట.

ఈ అపూర్వమైన వజ్రంయొక్క పుట్టు కపూర్వోత్తరాలను గురించిన కథ పైవిధంగా ప్రచారంలోవున్నదని స్ట్రీబరు గారు తమ గ్రంథంలో వ్రాస్తూ బహుశా ఆ ఓడ కెప్టను అవజ్రాన్ని తిన్నగా పిట్టుగారికే విక్రయించివుండడనిన్నీ అప్పట్లో యీదేశంలో చాలాప్రఖ్యాతిజెందినవజ్రాలవర్తకుడైన జామ్‌చందుకే వెయ్యి నవరసులకు విక్రయించి వుంటాడనిన్నీ ఆజామ్‌చందు దానిని పిట్టుగారికి ఇరవైవేల నవరసులకు విక్రయించివుండవచ్చునన్నిన్నీ స్ట్రీబరుగారు తమ అభిప్రాయాన్ని ఆ పుస్తకములో వ్రాశారు. స్ట్రీటరుగారి గ్రంథము 1896 లో ప్రకటించబడింది. ఈవజ్రాన్ని తాను సంపాదించిన కథనుగురించి పిట్టుగారు 1710 సంవత్సరంలో వ్రాసివుంచిన సంజాయిషీపత్రంలోని సంగతులు పిట్టుగారు అతని కొడుకూకూడా చనిపోయిన చాలాకాలానికి 1743 లో లండను డెయిలీపోస్టు అనే పత్రికలో ప్రకటించబడినాయి ఆ సంజాయిషీ పత్రం మళ్లీ 1776 లో జెంటిల్మెన్స్ మాగజీనులోనూ 1793 లో యూరపియనులు మాగజీనులోనూ ప్రకటించబడింది. స్ట్రీటరుగారు దానిని చదివి పైవిధంగా ఆకథలను సమన్వయ చేసివుంటారుగాని ఈ పిట్టుగారి చరిత్రలోని సంగతి సందర్భాలన్నీ ఆయన చదివివుంటే ఎలా అభిప్రాయపడేవారో!

(Memories of Madras by Sir Charles Lawson pp. 12-53; and 300.)

పిట్టువజ్రం ఏమైంది?

ఈ రీజెంటు వజ్రంయొక్క తదనంతర చరిత్రకూడా చిత్రమైనదే, 1722 వ సంవత్సరంలో ఫ్రెంచి రాజైన 15 వ లూయీ పట్టాభిషేక సమయంలో ఆ యనదరించిన కిరీటంలో ఈవజ్రాన్ని పొదిగారు. తరువాత ఫ్రెంచిదేశంలో ప్రజా విప్లవం జరిగినప్పుడు 1791లో జాతీయమహాసభవారి వుత్తర్వుప్రకారం తయారుచేయబడిన ఫ్రెంచి దేశరాజకుటుంబముయొక్క ఆభరణాల జాబితాలో ఈ వజ్రం కనబడుతూ వుంది. తగిన ధరవస్తే దీనిని విక్రయిద్దామని జాతీయ మహాసభవారు నిశ్చయించారు గాని కొనేవారు కనబడలేదు ఇంతలో తక్కువ ఆభరణాలతోపాటు దీనిని కూడా దొంగలు ఎత్తుకొనిపోయి ఒక చిన్నయిటి సరంబీలో దాచారు. కొంతకాలానికి ఫ్రెంచి ప్రజాస్వామికం అధికారులకు ఇది కనబడగా జాతీయ ధనాగారంలో వుంచారు. 1804 లో మహావీరుడైన నెపోలియన్ చక్రవర్తి తనకుపట్టాభిషేకమైనప్పుడు దానిని తన ఖడ్గములో తాపించాడు. నెపోలియన్ పదభ్రష్టుడైనప్పుడు ఆయన భార్య మేరీ లూయీ తక్కిన అమూల్యవస్తువులతో పాటు దీనిని తీసుకొనిపోయింది.

ఈలోపుగా 18 వ లూయీ ఫ్రెంచి రాజు కొడుకైన తండ్రి ఆ వజ్రాన్ని ఆయనకు పంపించివేశాడు. నెపోలియన్ ఎల్‌బా దీవినుండి తప్పించుకొని మళ్లీ చక్రవర్తికాగా లూయీరాజు ఆవజ్రంతో పరారీ అయి నెపోలియను వాటర్లూ యుద్ధంలో ఓడిపోయినతరవాత దానితో ప్యారీసుకు వచ్చాడు. 1830 లో 10 వ ఛార్లెసు పట్టాభిషేకంలో ఆ వజ్రాన్ని అలంకరించుకున్నాడు. మళ్లీ ప్రజాస్వామికం స్థాపించిన తరవాత అది కొనేవారు లేక ఫ్రెంచి వారి ఖజానాలోనే పడివుంది.

నవయౌవనము
ధాతుపుష్టికి, కామశక్తికి రసనవిలాసిని
ముక్తసమయమందు పిల్లలకువృద్ధిపరచి ఎల్లరకును దాంపత్యజీవితమున అపరిమిత కలిగించును. జప్పారు .1
నవనవయౌవని ఫార్మసీ, 184 నైనాలాను, మద్రాసు
తెలుగు:—చనలక్ష్మి అండు కో.
కోకినాడ:—లక్ష్మీనారాయణ అండ్ కో, మెయిన్‌రోడ్సు
హోలాల్లు.—లాంగీ ప్రేకింగు కంపెనీ.
రాజకొండ.—సేటిక్ర డాక్టరు పాలకొలుగారు.
కడుపు.—సూర్యప్రకాశం అండ్ సన్సు.
పిఠాపురము—చెలవత్తి నారాయణమూర్తి & సన్సు,
అనంతపురం—కె. సాంబయ్య, బాణ్ణిపేట.

వ్యాసులవారి జవాబు

[3-వ పేజీ తరువాయి]

ఈ కోతులకు మనుష్యులతోగాని, దేవతలతోగాని ప్రేమప్రసంగం వచ్చినప్పుడు ఆనౌచిత్యం పాఠకతప్పదు. అంగుకని వాల్మీకి వీళ్లకు కామరూపం పెట్టాడు. ఆ యింద్రజాలంతో సాధారణ్యం ఏర్పడిపోతుంది. ఈలాగ శృంగారరసంలో కూడా పాఠకుల మనస్సులను వాల్మీకి ఆ వజ్రం మధ్యకి తీసుకురావడం వీటన్నిటివల్లా ధరలు విపరీతంగా పెరిగిపోయినవి. ఈ ధరల పెరుగుదలవల్ల నిర్ణీతమైన ఆదాయము వచ్చే అధిక సంఖ్యాకుల జీవితప్రమాణం చాలా దారుణంగా తగ్గిపోయిందన్న విషయాన్ని గూడా మనం గమనించాలి. ఆనారోగ్యం ఔషధం మొదలైనవాటికి వారు గురికావలసి వస్తున్నారు-ధరలలో ఇన్‌ఫ్లేషనరీధోరణిని ఇలానే వుంచివేయడం ప్రమాదకరం. అమెరికన్ ప్రభుత్వంవారి ఆర్థికాభివృద్ధికాని మూలైన్ గారోన్నట్లు ఈ స్థితివుత్పత్తిదారులకూ వినియోగదారులకూ మధ్యా, యజమానులకూ - కూలీలకూ మధ్యా- పాలకులకూ బాకీదారులకూ మధ్యా విభేదాలనూ వైషమ్యాలనూ కలిగిస్తుంది.

నోట్లనిషేధం కనుగుణంగా వస్తువుత్పత్తి ఎక్కువ కానందున ఇండియాప్రభుత్వం చలామణిలో వున్ననోట్లను ఉపసంహరించడానికీ, వస్తువుత్పత్తికి, యుద్ధానంతరం కూడా అవసర మయ్యేవరకు, ఎక్కువ చేయడానికీ, ఎక్కువసమ్మలను విధించీ, నిర్బంధంగా ప్రజలు కూడబెట్టుకునేటట్లు చేసీ, ఎక్కువవడ్డీలకు ప్రభుత్వంబుణములు చేసీ, ఈ అధికడబ్బును చెలామణిలోనుంచి తగ్గించాలి. యుద్ధానంతరం పెద్ద పరిశ్రమలను స్థాపించడానికి మూలధనాన్ని వృద్ధి చేయు నుద్యమించితే ఇండియాప్రభుత్వం, ఈనోట్ల అధికచలామణీసమస్యనూ, ఇతర సమస్యలతోబాటు, పరిష్కరించడానికి విధానాన్ని తయారుచేయాలి. పరిశ్రమలు పెట్టుబడి కవసరమైనధనాన్ని ఈవిధంగానే సంపాదించగలదు - ప్రభుత్వం. అయితే అలాంటిపనులను జాతీయప్రభుత్వం ప్రజా అవసరాలను గమనించి, చేస్తుంది! యుద్ధారంభంనుంచీ నోట్లమొత్తం ఎక్కువకావడం దానిఫలితాలు ముందు ముందు గోతిలోపడకుండా జాగ్రత్తగా ఉండడానికి సూచనాపాలు అవుతుంది.

అధర్మయుద్ధం

భారతయుద్ధంలో అనుగదుసనా అధర్మయుద్ధాలు జరుగుతూనవైనై. చివరకు ప్రతినాయకుడు దుర్యోధనుడు భీమునిచేతిలో అధర్మంగానే చచ్చాడు. వ్యాసుడు ఆ అధర్మాన్ని దబాయించి బలవంతంగా కొట్టిపెట్టలేదు. ఎప్పటికప్పుడు ఎవళ్ల చేతనో ఒకళ్లచేతి పైకి తేలగొట్టించి ఏదో ఒకమాట ఇరువాసులా చెప్పించి పాఠకుని ఆకాంక్షను తనమీదికి ఎదురు తిరగకుండా చేసుకుంటాడు. ఉదా:

గదాయుద్ధంలో తొడలు తెగి దుర్యోధనుడు కింద పడ్